## జీఎస్టీ జరిమానా కట్టాల్సిందే

తనపై విధించిన రూ.273.50 కోట్ల జీఎస్టీ జరిమానాను సవాలు చేస్తూ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్ట్ తోసిపుచ్చింది. క్రిమి నల్ విచారణ తర్వాతే ఇలాంటి జరిమా నాలు విధించాలన్న పతంజలి వాదనతో న్యాయమూర్తులు శేఖర్ బి. సరాఫ్, విపిన్ చంద్ర దీక్షిత్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఏకీభవించ లేదు. క్రిమినల్ కోర్టు విచారణ అవసరం లేకుండానే సివిల్ వ్యాజ్యం ద్వారా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 కింద పన్ను అధికారులు జరిమానాలు విధించవచ్చునని బెంచ్ తేల్చి చెప్పింది. జీఎస్టీ జరిమానా ప్రొసీడింగ్స్‌కు సివిల్ స్వభావం ఉన్నదని, కాబట్టి వాటిపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవచ్చునని వివరణ ఇచ్చింది.


ప్రభాత

# సూర్య

www.suryaa.news

తెలుగు జాతీయ దిన పత్రిక

వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 5 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 32



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## క్రికెట్ విజయోత్సవాల్లో

# పెను విషాదం

- 11 మంది దుర్మరణం.. 50 మందికి పైగా గాయాలు
- ఆర్‌సీబీ కప్పు గెలవడంతో అభిమానుల్లో కట్టలు తెగిన ఉత్సాహం
- బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్దకు లక్షలమంది అభిమానులు
- తీవ్ర తొక్కిసలాట.. నియంత్రించలేకపోయిన పోలీసులు
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం
- న్యాయవిచారణకు ఆదేశించిన సిద్ధరామయ్య సర్కారు


3




# కొత్త రేషన్ కార్డుల దందా!

- మధ్యవర్తులుగా మీ సేవ కేంద్రాల ఆపరేటర్లు
- కొంత ముట్టజెప్పితే చేతికి పక్షం రోజుల్లో కార్డు
- లేనిపక్షంలో పెండింగ్‌లో క్షేత్రస్థాయి విచారణ
- ఇదీ గ్రేటర్‌లో కొత్త రేషన్‌కార్డుల పరిస్థితి



హైదరాబాద్

గ్రేటర్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల దందా బాహాటంగా కొనసాగుతోంది. సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుండడంతో పేదలు పెద్ద ఎత్తున మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెల్ల రేషన్‌కార్డు (ఆహార భద్రత)తో ముడిపడి ఉండడంతో ప్రాధాన్యం పెరిగినట్లయింది. దీంతో పేద కుటుంబాలు మీ సేవ కేంద్రాలను ఆశ్రయించి కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటున్న ప్పటికీ.. క్షేత్రస్థా విచారణ మాత్రం ముందు సాగడం లేదు. దరఖాస్తుదా రు ల అవసరాన్ని సొమ్ము చేసుకునేందుకు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లు దళారులుగా అవతారమెత్తి కనీసం కొంత ఖర్చు (రూ.3000 నుంచి 5,000 వరకు) భరించేందుకు సిద్ధమైతే పక్షం రోజుల్లో క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయించి కార్డు చేతిలో పెడతామని పేదలను నమ్మిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పౌర సరఫరాల సిబ్బంది సైతం మధ్యవర్తుల ద్వారా వ చ్చిన దరఖాస్తులను - మిగతా 2లో



## 2027 ఫిబ్రవరిలో జన, కులగణన

- అదే నెలలో పూర్తి చేయాలని నిర్ణయం
- తొలి దశలో 2026లోనే హౌస్ లిస్టింగ్
- రెండో దశలో జనాభా లెక్కల సేకరణ
- మంచు ప్రభావిత ప్రాంతాల్లో అంతకు ముందే..
- ఈ నెల 16న గెజిట్ నోటిఫికేషన్
- కేంద్ర హోంశాఖ ప్రకటన
- రూ.13,000 కోట్ల వ్యయ అంచనా
- జన గణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన!

## పార్టీ పరిశీలకులు

# గ్రామాలకు వెళ్లాలి

- రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్
- కార్యకర్తలకు భరోసా కల్పించాలి.. వారి సమస్యలను పరిష్కరించాలి
- పార్టీ కమిటీల నియామకాలను పూర్తి చేయాలి
- పీసీసీ పరిశీలకులతో మీనాక్షి సమావేశం
- జై భీమ్.. జై బాపూ కార్యక్రమంపై నేతలకు ప్రశంసలు



హైదరాబాద్

పార్టీ పరిశీలకులుగా నియమితులైన నేతలందరూ గ్రామాలకు వెళ్లాలని, కార్యకర్తలకు భరోసా కల్పించే దిశలో తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవ హారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కోరారు. క్షేత్రస్థా యిలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని సూచిం చారు. బుధవారం గాంధీభవన్‌లో ఆమె 'జై భీమ్.. జై బాపూ.. జై సంవిధాన్'కార్యక్రమ సమన్వయకర్తలు, పీసీసీ పరిశీలకులతో సమావేశమయ్యారు. జిల్లాల వారీగా పరిశీలకులతో భేటీ తర్వాత ఆమె వారితో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ - మిగతా 2లో

## సైన్యం ప్రతిష్ఠను దెబ్బతీయడం

# వాక్‌స్వాతంత్ర్యం కాదు

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం

సమన్ల రద్దు పిటిషన్ కొట్టివేత

భారత్ జోడో యాత్రలో రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని కేసు

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై

# ప్రభుత్వం సీరియస్

- ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహ
- డైట్ కాంట్రాక్టర్ తొలగింపు
- కలుషిత ఆహారంతోనే రోగులకు అస్వస్థత: నిజనిర్ధారణ కమిటీ



హైదరాబాద్/శ్రీనగర్‌కాలనీ

ఎర్రగడ్డలోని మానసిక వైద్యశాలలో కలుషితాహారం తిని ఒకరు మృతి చెందడంతోపాటు 92 మంది అస్వస్థతకు గురైన ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహ బుధవారం ఉదయం ఆసుపత్రిని సందర్శించారు. సంఘటనకు గల కారణాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితను అడిగి తెలుసు కున్నారు. అస్వస్థతకు గురైన రోగులను పరామర్శించిన ఆయన, జరిగిన ఘట నపై విచారం వ్యక్తం చేశారు. కాగా, ఆసుపత్రికి కలుషిత ఆహార - మిగతా 2లో

# సందేహాలు తీర్చేందుకు 'భూ మిత్ర'



## భూభారతి పోర్టల్‌లో నాలుగు భాషల్లో చాట్‌బాట్

హైదరాబాద్

భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన 'భూ భార తి' పోర్టల్‌లో దరఖాస్తుదారుల సందేహాలు తీర్చేందుకు 'భూ మిత్ర' చాట్‌బాట్‌ను చేర్చా రు. నాలుగు భాషల్లో సమాధానాలు చెప్పే ఈ చాట్‌బాట్‌ను ట్రిపుల్ ఐటీ హైదరా బాద్‌లోని ప్రాజెక్ట్ ల్యాబ్ పరిశోధకులు రెండు నెలల్లోనే రూపొందించారు. భూములు కొనడం, అమ్మడానికి సంబంధించిన సందేహాలను టైప్ చేస్తే తెరపై సమాధానం చూపిస్తుంది. త్వరలో ఆడియో సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తేనున్నట్లు ప్రాజెక్ట్ ల్యాబ్ అధినేత వై.ప్రకాశ్ వెల్లడించారు. ప్రభుత్వం భూభారతి పోర్టల్‌లో అన్ని సౌకర్యా లు ఉండాలన్న లక్ష్యంతో అత్యాధునిక సమా చార సాంకేతిక పరిజ్ఞానాన్ని, శక్తిమంతమైన ఫైర్‌వాల్స్‌ను ఏర్పాటు చేసింది. రెండు నెలల కిందట ఈ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా కొన్ని మండలాల్లో ప్రవేశపెట్టినప్పుడు సందేహాలు తీర్చుకునే అవకాశం లేదని గుర్తించింది. దీని కోసం ఓ చాట్‌బాట్ - మిగతా 2లో

# పార్టీ పరిశీలకులు గ్రామాలకు వెళ్లాలి

-మొదటిపేజీ తరువాయి
బలోపేతం గురించి ఆమె.. నేతలకు దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో పరిశీలకులు బాధ్యతగా పనిచేయాలని, మండల కమిటీలను ఎంపిక చేసే ప్రక్రియను సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలోని 5 గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యకర్తల్లో చైతన్యం తీసుకురావాలని, ప్రతి యూనిట్‌కు ఒకరు చొప్పున మండల కమిటీలోకి తీసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నాయకుల్లో నామినేటెడ్ పోస్టులకు అర్హులెవరన్న దానిని గుర్తించాలని సూచించారు. జై బాపూ, జై భీమ్.. కార్యక్రమం తెలంగాణలో బాగా జరుగుతోందని, దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందున్నామని చెప్పిన ఆమె, సమన్వయకర్తలకు రాహుల్ గాంధీ పక్షాన ప్రశంసలు తెలియజేశారు.

**ఫోన్ చేసి మాట్లాడిన మీనాక్షి**

సమావేశంలో భాగంగా ప్రతి జిల్లాలో పార్టీ కమిటీల నియామకం ఎంత వరకు వచ్చిందన్న అంశాన్ని మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. పరిశీలకులు సమర్పించిన నివేదికలు చూసిన ఆమె, బాగా పనిచేసిన నేతలకు అభినందనలు తెలిపారు. కమిటీల నియామకంలో తాత్సారం చేస్తున్నారన్న నివేదికల మేరకు మహబూబ్‌నగర్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, నల్లగొండకు చెందిన ఓ ఎమ్మెల్సీకి ఆమె నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. పార్టీ కమిటీల నియామకాలను వాయిదా వేయవద్దని వారికి సూచించారు.

**మంత్రితో ముఖాముఖి**

కాగా, బుధవారం గాంధీభవన్‌లో 'మంత్రితో ముఖాముఖి'కార్యక్రమం జరిగింది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దాదాపు మూడు గంటల పాటు గాంధీభవన్‌లో ఉండి ప్రజల నుంచి వారి సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. మొత్తం 100కు పైగా వినతిపత్రాలు వచ్చాయని, తక్షణమే పరిష్కరించ గలిగిన వాటిపై అధికారులతో అప్పటికప్పుడే మాట్లాడి పరిష్కరించారని, మిగిలినవి ఆయా శాఖలకు పంపామని మంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్‌కార్డులు, కరెంటు బిల్లులు, ఇతర సంక్షేమ పథకాల కోసం ప్రజులు దరఖాస్తులిచ్చారని తెలిపారు. కాగా, మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ కూడా మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కవితపై కేసీఆర్ నారాజ్!

హైదరాబాద్



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన కూతురు విషయంలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారా? కేసీఆరే తనకు ఏకైక నాయకుడని కవిత అంటున్నా.. గులాబీ బాస్ నుంచి ఆమెకు పిలుపు రాకపోవడానికి కారణం అదేనా? అంటే విశ్వసనీయ సమాచారం ప్రకారం అవుననే సమాధానమే వస్తోంది. గత కొద్దిరోజులుగా కవిత వ్యవహరిస్తున్న తీరు పట్ల కేసీఆర్ కోపంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఓవైపు తాను రాసిన లేఖను లీక్ చేసిన వారెవరో తేల్చాలని కవిత కోరుతున్నా, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టినా.. ఆయన మాత్రం ఈ పరిణామాలను ఒక కొలిక్కి తెచ్చే ఆలోచనలో లేరని అంటున్నారు. "కేసీఆర్‌కు ఎవరి మీదనైనా కోపం వస్తే ఇక అంతే. కలిసేది ఉండదు. ఇప్పుడు కవిత విషయంలోనూ ఆయన కోపంగానే ఉన్నారు, అందుకే ఆమెను పిలిచి మాట్లాడలేదు" అని బీఆర్ఎస్ నేత ఒకరు అన్నారు. వాస్తవానికి కవిత లేఖ బహిర్గతమై పది రోజులైంది. తొలి రెండు, మూడు రోజుల్లో కేసీఆర్ దీనిపై ఏమైనా స్పందిస్తారా? లేదంటే ఆమెను ఫామ్‌హౌసకు పిలిచి మాట్లాడతారా? అన్న చర్చ జరిగింది. కవిత కూడా తండ్రి నుంచి పిలుపొస్తే వెళ్దామనే ఉద్దేశంతో ఉన్నారని అప్పట్లో జాగృతి వర్గాలు పేర్కొన్నాయి. కానీ, కొన్ని విషయాలను ఆమె బహిరంగంగా లేవనెత్తడంతో ఆమెను పిలిచేందుకు కేసీఆర్ ప్రస్తుతానికి సానుకూలంగా లేరని అంటున్నారు. మరోవైపు ఎంపీ దామోదర్‌రావు, లీగల్ సెల్ అధ్యక్షుడు గండ్ర మోహన్‌రావు.. కవిత నివాసానికి వెళ్లి ఆమెతో చర్చలు జరపగా.. ఎందుకెళ్లారని వారిలో ఒకరిని కేసీఆర్ ప్రశ్నించినట్లు తెలిసింది. అంటే.. వారంతట వారే చొరవ తీసుకుని వెళ్లారు తప్ప.. కేసీఆర్ పంపలేదని సమాచారం.

**ఎవరేం చెప్పినా స్పందించని కేసీఆర్!**

కవిత విషయాన్ని తన వద్ద ఎవరైనా ప్రస్తావించినా, ఏం చెప్పినా వినడం తప్ప.. దానిపై కేసీఆర్ ఏమీ స్పందించడం లేదని పార్టీ నేతలు చెబుతున్నారు. తన నాయకత్వాన్ని కవిత సమర్థిస్తున్నా.. పార్టీ, కుటుంబ వ్యవహారాలను బహిర్గతం చేశారనే అసంతృప్తితో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె విషయంలో పార్టీ నేతలెవరూ మాట్లాడొద్దని కూడా కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. జాగృతి వేదికగా కవిత నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కూడా బీఆర్ఎస్ క్యాడర్ వెళ్లకుండా పార్టీ అంతర్గత ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. బుధవారం ఇందిరాపార్కు వద్ద జరిగిన నిరసన కార్యక్రమానికి పార్టీ కింది స్థాయి కార్యకర్తలు కూడా ఎవరూ వెళ్లలేదు. తెలంగాణ జాగృతి మద్దతుదారులు మాత్రమే అందులో పాల్గొన్నారు. జాగృతి జెండాలు మాత్రమే కనిపించాయి. గతంలో పలు సందర్భాల్లో జాగృతి తరఫున కవిత కార్యక్రమాలు చేపట్టినప్పుడు పార్టీ కార్యకర్తలు కూడా కొందరు హాజరయ్యేవారు. ఆ కార్యక్రమం పార్టీకి చెందినదిగానే భావించేవారు. కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ వేరు, జాగృతి వేరు అన్న భావన నెలకొందని రెండు వర్గాలూ అంటున్నాయి.

**కవిత అడుగులు ఎటువైపు?**

కవిత తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి ప్రస్తుతానికి తెలంగాణ జాగృతి ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయంతోనే ఉన్నారని సమాచారం. తండ్రి నుంచి పిలుపు వచ్చినా, రాకున్నా.. తన పని తాను జాగృతి ద్వారా చేసుకుపోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తన కార్యక్రమాల్లో జాగృతి జెండాలు, బ్యానర్లు తప్ప.. బీఆర్ఎసకు సంబంధించినవి ఎక్కడా లేకుండా చూసుకుంటున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలతోనే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరూ హాజరు కాకపోయినా.. కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోగలిగామని జాగృతి నేతలు అన్నారు. దీనిని బట్టి చూస్తే బీఆర్ఎసలో స్పష్టమైన విభజన వచ్చినట్లు కనిపిస్తోంది. కవిత సాంకేతికంగా గులాబీ పార్టీలో కొనసాగుతున్నా.. వ్యవహారాలు మాత్రం ఎవరికివారే యమునా తీరే అన్న రీతిలోనే నడుస్తున్నాయి. ఏదైనా ఒక కీలక పరిణామం జరిగే వరకు పరిస్థితి ఇదే రీతిలో ఉండే అవకాశాలున్నాయి.

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్.. ఇంకా జాప్యమే!

హైదరాబాద్



షెడ్యూల్ ఇంకా విడుదల కాని కారణంగా ఇంజనీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియ మరింత ఆలస్యం కానుంది. మే 11వ తేదీనే సెట్ ఫలితాలు విడుదల చేశారు. సాధారణంగా ఈఏపీసెట్ ఫలితాలు విడుదలైన వెంటనే షెడ్యూల్ ప్రకటిస్తారు. గత ఏడాది కన్నా ఈ సంవత్సరం ముందే కౌన్సెలింగ్ చేపడతామని, క్లాసులు కూడా త్వరగా ప్రారంభిస్తామని ఉన్నత విద్యామండలి ఆరునెలల క్రితమే చెప్పింది. కానీ సెట్ ఫలితాలు విడుదలై నెల కావొస్తున్నా ఇంతవరకూ కౌన్సెలింగ్‌పై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. జాప్యానికి వారు అనేక కారణాలు చెబుతున్నారు. ఈ నెల రెండో వారం వరకూ షెడ్యూల్ మాత్రం ఇచ్చే ప్రయత్నం చేస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. రానురాను ప్రక్రియ ఆలస్యమవుతున్న కారణంగా ఇంజనీరింగ్‌లో చేరాలనుకునే విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. మరోవైపు యాజమాన్య కోటాలో చేరాలనుకునే వారు ఇతర రాష్ట్రాల వైపు చూస్తున్నారు.

**ఏఐసీటీఈనే కారణమా?**

కాలేజీల్లో సీట్లు, బ్రాంచ్‌లకు సంబంధించి ప్రతీ కాలేజీకి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అనుమతి అవసరం. ఏటా ఏప్రిల్ నెలాఖరు, లేదా మే మొదటివారంలోనే ఈ గుర్తింపు ఇస్తుంది. తమతో సంప్రదించిన తర్వాతే సీట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని అన్ని రాష్ట్రాలూ ఏఐసీటీఈకి లేఖలు రాశాయి. అనుమతి ఇచ్చినా, రాష్ట్ర పరిధిలోని విశ్వవిద్యాలయాలు కొత్త సీట్లు, బ్రాంచ్‌కు అనుబంధ గుర్తింపు నిరాకరిస్తున్నాయి. ఇది న్యాయ వివాదానికీ కారణమవుతోంది. వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని ఈసారి ఏఐసీటీఈ ఆచితూచి అడుగులేస్తోంది. ఈ కారణంగానే అనుమతి ఇవ్వడానికి ఆలస్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 13లోగా ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని ఏఐసీటీఈ తెలిపింది. దీంతో రాష్ట్రంలో ఎన్ని ఇంజనీరింగ్ సీట్లు ఉంటాయనే దానిపై స్పష్టత వస్తుంది. ప్రస్తుతం 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. గత ఏడాది దాదాపు 12 వేల సీట్ల పెంపునకు కాలేజీలు ముందుకొచ్చాయి. 3 వేల సీట్లు పెంచినా రాష్ట్ర ప్రభుత్వం అనుమతించలేదు.

**ఖరారు కాని ఫీజులు**

ఇంజనీరింగ్ ఫీజులు ఖరారవ్వకపోవడమూ కౌన్సెలింగ్‌కు అడ్డంకిగా మారింది. రాష్ట్ర ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ ప్రతీ మూడేళ్లకోసారి ఇంజనీరింగ్ ఫీజులను సమీక్షిస్తుంది. 2025%–%26 విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు ఖరారు చేయాల్సి ఉంది. ప్రైవేట్ కాలేజీలు సమర్పించిన గడిచిన మూడేళ్ల వార్షిక నివేదికలపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. కాలేజీలు కృత్రిమంగా జమా ఖర్చుల నివేదికలు ఇచ్చాయనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ఎఫ్ఆర్‌సీ ప్రభుత్వానికి తెలిపింది. సర్కార్ నుంచి ఇంత వరకూ ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. కౌన్సెలింగ్ చేపట్టే సమయంలో ఏ కాలేజీలో ఎంత ఫీజు అనే వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఫీజులపై స్పష్టత లేని కారణంగా కౌన్సెలింగ్ సాఫ్ట్‌వేర్‌లో వివరాలు ఫీడ్ చేయలేమని అధికారులు అంటున్నారు.

**ముందుకు సాగని అనుబంధ గుర్తింపు**

కౌన్సెలింగ్ నాటికి వర్సిటీలు సీట్లు, బ్రాంచ్‌లు ఖరారు చేసి, అనుబంధ గుర్తింపు ఇవ్వాలి. ఈ జాబితాను సాంకేతిక విధ్యావిభాగానికి పంపాలి. వీటి ఆధారంగానే సాఫ్ట్‌వేర్ రూపొందిస్తారు. విద్యార్థులు కన్వీనర్ కోటాకు ఆప్షన్లు ఇవ్వడానికి వీలుంటుంది. ఇప్పటికే కాలేజీల తనిఖీలు పూర్తి చేసిన జేఎన్‌టీయూహెచ్.. కొన్నింటిపై అభ్యంతరాలు లేవనెత్తింది. ల్యాబ్‌లు, ఫ్యాకల్టీ సరిగా లేదని పేర్కొంది. వీటిని సరిచేసుకునేందుకు గడువు కూడా ఇచ్చింది. మరోవైపు కొత్త సీట్ల పెంపుపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. ఇవన్నీ అఫ్లియేషన్ల ప్రక్రియను ముందుకు కదలనివ్వడం లేదు. జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల భర్తీకి జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు పెట్టింది. అయినా రాష్ట్ర కౌన్సెలింగ్ ముందుకు కదిలేట్టు లేదు.

**ప్రైవేట్ కాలేజీల హడావిడి**

రాష్ట్ర కౌన్సెలింగ్ ఆలస్యమవ్వడం, విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లో సీట్లపై ఆరా తీయడంతో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో గుబులు మొదలైంది. దాదాపు 35 వేల సీట్లు యాజమాన్య కోటా కింద భర్తీ అవుతాయి. కన్వీనర్ సీట్ల భర్తీ తర్వాతే మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేయాలి. దీంతో కాలేజీలు ముందే సీట్ల రిజర్వేషన్‌పై ఆరాట పడుతున్నాయి. పీఆర్వోలు, కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకొని సీట్లు అనధికారికంగా భర్తీ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.

## కొత్త రేషన్ కార్డుల దందా!

-మొదటిపేజీ తరువాయి
మాత్రమే పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులుగా సిఫార్సులు చేస్తున్నట్లు తెలుస్తోంది. సిఫార్సులు లేని దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడం గమనార్హం.

2.66 లక్షలకుపైగా దరఖాస్తులు

గ్రేటర్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్%–%మల్కాజిగిరి జిల్లాల పరిధిలో రెండు నెలలుగా కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా సుమారు 2.66 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పదేళ్లలో పెద్దగా రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొత్త కార్డుల కోసం తాకిడి పెరిగినట్లయింది.
పెళ్లి చేసుకుని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న మొత్తం దరఖాస్తుల్లో ఇప్పటి వరకు క్షేత్రస్థాయి విచారణ పూర్తయి పదిశాతం మించి కార్డులు కూడా మంజూరుకు నోచుకోనట్లు తెలుస్తోంది. మెజార్టీ దరఖాస్తులు పెండింగ్‌లో మగ్గుతుండగా, సిఫార్సు దరఖాస్తులు మాత్రం స్పీడ్‌గా విచారణకు నోచుకొని మంజూరు అవుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

**ప్రజాపాలన దరఖాస్తుల పరిస్థితి సైతం..**

ప్రజాపాలనలో అందిన దరఖాస్తుల ఆధారంగా సర్వేలో విచారణ పూర్తయిన వాటికి కూడా మధ్యవర్తుల సిఫార్సులు లేకుండా మోక్షం లభించడం లేదు. విచారణ పూర్తయిన దరఖాస్తులకు సిఫార్సు ఉంటే మాత్రం కార్డులు ఠంచన్‌గా మంజూరవుతున్న సంఘటనలు అనేకం. మిగితావి పెండింగ్‌లో మగ్గుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొత్తలో నిర్వహించిన ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం సుమారు 5.73 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. సమగ్ర సర్వే ద్వారా మొత్తం 22 లక్షల కుటుంబాల వివరాలు సేకరించారు. అందులో రేషన్ కార్డులు లేని సుమారు 83 వేల కుటుంబాలను గుర్తించారు. వాటిపై నిబంధల ప్రకారం విచారణ నిర్వహించి 70 శాతం కుటుంబాలుగా అర్హులు అని తేల్చారు. పారదర్శకత కోసం వార్డు సభల్లో లబ్దిదారుల జాబితాను ప్రకటించిన తర్వాతే కార్డుల మంజూరుకు సిఫార్సు చేయాలని జీహెచ్‌ఎంసీ భావించినప్పటికీ.. తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో వార్డు సభలు వాయిదా పడి ప్రక్రియ ముందుకు సాగలేదు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లేని శివారు ప్రాంతాల దరఖాస్తుదారుల్లో అర్హుల జాబితా ప్రకటించారు. వాటి మంజూరుకు కూడా మధ్యవర్తుల సిఫార్సు తప్పడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

## సందేహాలు తీర్చేందుకు 'భూ మిత్ర'

-మొదటిపేజీ తరువాయి
ఉండాలని రెవెన్యూ అధికారులు భావించారు. ఈ మేరకు ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లోని ప్రాజెక్ట్స్ ల్యాబ్ ప్రతినిధులను సంప్రదించగా.. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసేందుకు అంగీకరించారు. భూముల వివరాలు, రిజిస్ట్రేషన్ అంశాలు, సర్వే నంబర్లు, నిషేధిత భూముల జాబితా తదితర అంశాలన్నింటినీ రెవెన్యూ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. వీటికి ఒక సాఫ్ట్‌వేర్ తయారుచేశారు. భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలుచేస్తున్న గ్రామాలకు వెళ్లి రైతులు, అధికారులతోపాటు కృత్రిమమేధ ద్వారా సందేహాలను సేకరించారు. తొలుత తయారుచేసిన సాఫ్ట్‌వేర్‌తో వాటి వివరాలను కలిపి అప్లైడ్ రీసెర్చ్ ఇంజినీర్ అఖిల శ్రీమానస చాట్‌బాట్‌ను రూపొందించారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీ, ఉర్దూ భాషల్లో సందేహాలను టైప్ చేస్తే.. తెరపై సంబంధిత భాషలో సమాధానం ఇస్తుందని అఖిల తెలిపారు. ఆగస్టు 15లోపు సాఫ్ట్‌వేర్‌ను మరింత మెరుగ్గా నవీకరిస్తామని వివరించారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

-మొదటిపేజీ తరువాయి
పదార్థాలను సరఫరా చేసిన డైట్ కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగించాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. అధికారులు అస్వస్థతకు గురైన వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉస్మానియాలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ నెల రెండున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అందించిన ఒక స్వీట్ వల్లే ఇది జరిగిందని వైద్య సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారని, ఇతర ఆహార పదార్థాలతోపాటు వాటి శాంపిల్స్ కూడా పరీక్షలకు పంపించామని మంత్రి తెలిపారు. పరీక్షల అనంతరం వచ్చిన నివేదిక ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నిజనిర్ధారణకోసం డీఎంఈతో కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే బోరబండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో ఇలాంటి సంఘటన జరగడం, ఓ రోగి చనిపోవడం బాధాకరమని ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**కలుషిత ఆహారం వల్లే ఘటన..**

రోగుల అస్వస్థతకు ప్రధాన కారణం కలుషిత ఆహారమేనని నిజనిర్ధారణ కమిటీ తేల్చింది. డీఎంఈ డాక్టర్ రాజేంద్రకుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితలు విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వం ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ పద్మజను ఆ విధులనుంచి తప్పించి.. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది. అలాగే ఆమె స్థానంలో ఉస్మానియా ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ బి.శంకర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించింది.

## మహిళా సంఘాలకు తపాలా ఆర్థిక సేవలు!

హైదరాబాద్

మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీల కోసం తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. దీని వల్ల రుణాల తిరిగి చెల్లింపులు సులభతరమవుతాయని ఆ శాఖ భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని 10 గ్రామాల్లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలుచేసింది. అది విజయ వంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా తపాలా కార్యాలయాల ద్వారానే ఈ సేవలను కొనసాగించాలని సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం మహిళా సంఘాలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటూ వాటి ద్వారానే తిరిగి చెల్లిస్తున్నాయి. గ్రామాల్లో బ్యాంకులు తక్కువగా ఉండటంతో తిరిగి చెల్లింపులు సమస్యగా మారాయి. బ్యాంకులు ఉన్న ప్రాంతాలకు వెళ్లి, చెల్లించి వస్తుండటం సభ్యులకు ఇబ్బందికరంగా మారడంతోపాటు చెల్లింపులు ఆలస్యమవుతున్నాయి. దీంతో అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉన్న తపాలా కార్యాలయాల సేవలను వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. అందుకు స్త్రీనిధి సమాఖ్య అధికారులు ఇటీవల తపాలా శాఖ అధికారులతో చర్చలు జరిపారు. మహిళా సంఘాల సభ్యుల చెల్లింపులను స్వీకరించేందుకు వారు అంగీకరించారు. ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ప్రారంభించిన మొయినాబాద్ మండలంలో స్త్రీనిధి యాప్ ద్వారా ఈ సేవలను కొనసాగించారు. రుణాలను తిరిగి చెల్లించేలా యాప్‌ను మహిళా సంఘాల సభ్యుల ఖాతాలతో అనుసంధానించారు. ఈ విధానం సౌలభ్యంగా ఉందని అక్కడి మహిళా సంఘాల సభ్యులు తెలపడంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈ విధానాన్ని జులై నుంచి అన్ని జిల్లాల్లో అమలుచేయాలని నిర్ణయించారు. సేవలను వినియోగించుకున్నందుకు తపాలా శాఖకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఛార్జీలను చెల్లిస్తుంది.

# క్రికెట్ విజయోత్సవాల్లో పెను విషాదం

బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్లో నెగ్గి- కలల కప్‌ను సొంతం చేసుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు విజయోత్సవాల ఘట్టంలో పెను విషాదం చోటుచేసుకుంది. బెంగళూరు నగరంలో బుధవారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి అభిమానులు భారీ ఎత్తున చేరుకోవటంతో తొక్కిసలాట జరిగింది. 11 మంది దుర్మరణం చెందగా.. 50 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. అహ్మదాబాద్‌లో మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లో గెలిచి 'ఈ సల కప్ నమ్దే' (ఈసారి కప్ మనదే) నినాదాన్ని సాకారం చేసుకున్న ఆర్‌సీబీ జట్టు బుధవారం మధ్యాహ్నం 2.45 గంటలకు హెచ్‌ఏఎల్ విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడ ఆటగాళ్లకు ఘన స్వాగతం లభించింది. కర్ణాటక ప్రభుత్వం విధానసౌధ ప్రాంగణంలో క్రికెటర్లను సన్మానించాలని నిర్ణయించడంతో జట్టు సభ్యులు బస్సుల్లో సాయంత్రం 4.30 గంటలకు విధానసౌధలో అడుగుపెట్టారు.. అక్కడ గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాత్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. పావుగంటలోనే కార్యక్రమం ముగిసింది. తర్వాత చిన్నస్వామి స్టేడియంలో జట్టును సన్మానించడానికి కర్ణాటక క్రికెట్ సమాఖ్య సన్నాహాలు చేసింది. విధాన సౌధ నుంచి ఆ స్టేడియం కేవలం అర కిలోమీటరు దూరంలోనే ఉంటుంది. అక్కడ సాయంత్రం 6 గంటలకు విజయోత్సవాలు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అప్పటికే ఆ ప్రాంతానికి భారీ ఎత్తున అభిమానులు చేరుకున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత బెంగళూరు జట్టు ఐపీఎల్ కప్‌ను సొంతం చేసుకోవడంతో క్రికెట్ అభిమానులతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. అంచనాకు మించి జనం రావడంతో నియంత్రించడం పోలీసుల వల్ల కాలేదు. స్టేడియం సామర్థ్యం 35 వేల మంది మాత్రమే. కానీ మూడు లక్షల మందికి పైగా అభిమానులు తోసుకొచ్చారు. అదే సమయంలో వర్షం కురవడంతో సాయంత్రం 4 గంటల సమయంలో వెనుక గేటు వద్ద తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాతపడ్డారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లోనే సాయంత్రం 6.10 గంటల సమయంలో క్రికెట్ జట్టు స్టేడియంలోకి ప్రవేశించగా, 6.30 గంటలకల్లా విజయోత్సవ కార్యక్రమం ముగిసింది.

**ఐదుగురి పరిస్థితి విషమం**

తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందగా, మరో 50 మందికి పైగా గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వివరించారు. వారికి ఐసీయూల్లో చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలంలోనే ముగ్గురు చనిపోగా, ఆస్పత్రుల్లో చేర్చేలోగా ముగ్గురు, చికిత్స సమయంలో ఐదుగురు మరణించారు. ఈ దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు. ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరిహారం..**

విజయోత్సవ వేళ ఈ దుర్ఘటన దురదృష్టకరమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అంచనాకు మించి అభిమానులు చేరుకోవడంతో నియంత్రణ సాధ్యపడలేదని వెల్లడించారు. ఈ అనూహ్య ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారి చికిత్స వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. గాయాలపాలైన వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారని వివరించారు. ఈ ఘటనపై న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు తొక్కిసలాటకు సర్కారు వైఫల్యమే కారణమని విపక్షాలు ఆరోపించాయి. హెచ్‌ఏఎల్ నుంచి విధానసౌధ వరకు విజయోత్సవ ర్యాలీకి అనుమతి ఇచ్చి ఉంటే లక్షలమంది ఒకేచోట చేరుకోవాల్సిన అవసరం ఉండేది కాదని విపక్ష నేత ఆర్.అశోక్ వ్యాఖ్యానించారు.

**ఏపీ గవర్నర్, సీఎం విచారం**

ఈనాడు, అమరావతి: బెంగళూరు చినస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ జట్టు సన్మాన కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో పలువురు మృతి చెందడంపై ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**దురదృష్టకర ఘటన: కిషన్‌రెడ్డి**

ఈనాడు, హైదరాబాద్: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకర ఘటన అని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, ఆ రాష్ట్ర పోలీసుల వైఫల్యమే కారణమని ఆరోపించారు.

బెంగళూరులో తొక్కిసలాట ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన సంతాపం ప్రకటించారు.

మృతుల్లో ఎక్కువ మంది 20 ఏళ్లలోపు వారే

సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కప్‌ను అందుకున్న అభిమాన క్రీడాకారులను చూడాలన్న ఆశలు ఆవిరయ్యాయి. ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం కాస్తా తొక్కిసలాట కారణంగా చిన్నస్వామి స్టేడియం బాధితుల రోదనలతో నిండిపోయింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా వారిలో తొమ్మిదిమంది వయసు 20 ఏళ్లలోపే. ఆస్పత్రుల్లో చేరిన వారి సంఖ్య అధికారికంగా 35కు పైగా ఉండగా చిన్నపాటి గాయాలతో ఇంటికి చేరిన వారు, ఇతర ఆస్పత్రుల్లో చేరినవారి సంఖ్య 400కు పైగా ఉంటుందని అంచనా.

మొత్తం మృతులు: 11
పురుషులు: 6
మహిళలు: 5
దివ్యాంశి (13), దివ్య (26), శ్రవణ్ (17), భూమిక (20), సహన (19), చిన్మయి (19) పూర్ణ చంద్ర (35) శరత్ (17)
గుర్తు తెలియని మృతులు: 20 ఏళ్ల యువకుడు, 19 ఏళ్ల యువకుడు, మరో పదహారేళ్ల యువకుడు.

# 2027 ఫిబ్రవరిలో జన, కులగణన

ఢిల్లీ

దేశ 16వ జన గణనను 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటే కుల గణననూ చేపట్టి అదే నెల చివరి నాటికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటలకల్లా జన గణన పూర్తి కానుంది. అంతకుముందే 2026 ఏప్రిల్‌లోనే తొలి విడత హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 సెప్టెంబరు ఆఖరు నాటికే జన గణన పూర్తి కానుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబరు 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించింది. జనాభా లెక్కల చట్టం-1948లోని (సెన్సస్ యాక్ట్-1948) సెక్షన్ 3 నిబంధనల ప్రకారం.. ఈ వివరాలను ఈ నెల 16న అధికారిక గెజిట్‌లో ప్రచురించనున్నట్లు కేంద్ర హోంశాఖ బుధవారం వెల్లడించింది. వాస్తవానికి 2021లోనే జన గణన జరగాల్సి ఉంది. కొవిడ్ మహమ్మారి కారణంగా అది వాయిదా పడింది. ఇన్నాళ్లకు మళ్లీ కొత్త షెడ్యూలు వచ్చింది. పదహారు ఏళ్ల తర్వాత జన గణన జరగనుంది. ఇదివరకు కేవలం జనాభా లెక్కలు, ఎస్సీ, ఎస్టీ కులాల వివరాల సేకరణకే ప్రభుత్వం పరిమితమైంది. ఇప్పుడు తొలిసారిగా ఓబీసీ కులాల వివరాలనూ ప్రత్యేకంగా సేకరించనుంది. కుల గణనకు ఏప్రిల్ 30వ తేదీన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది.

జనాభా లెక్కలతోపాటే జాతీయ జనాభా రిజిస్టరును (ఎన్‌పీఆర్) అప్‌డేట్ చేస్తారా లేదా అనే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. 2020లో జన గణన సమయంలో మాత్రం ఎన్‌పీఆర్ అప్‌డేట్ వెంటనే జరుగుతుందని పేర్కొంది. కానీ కొవిడ్‌తో జన గణనే జరగలేదు. 2027లో జన గణనకు రూ.13,000 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. 2021లో చేపట్టాలనుకున్న జన గణనకు 2019 డిసెంబరు 24న జరిగిన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జన గణనకు రూ.8,754 కోట్లు, ఎన్‌పీఆర్ అప్‌డేట్‌కు రూ.3,941 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించింది.

జన గణన రిజిస్ట్రార్ జనరల్‌కు కేంద్ర ప్రభుత్వం.. 2025-26 బడ్జెట్‌లో కేవలం రూ.574 కోట్లే కేటాయించింది. అయితే జనాభా లెక్కల సేకరణకు నిధుల కేటాయింపు పెద్ద సమస్య కాదని అధికారులు అంటున్నారు.

దాదాపు 30 లక్షల మంది సిబ్బంది ఈ జన గణనలో పాలుపంచుకుంటారు.

2011 జనాభా లెక్కల ప్రకారం.. దేశ జనాభా 121.01 కోట్లు. ఇందులో 62.3 కోట్ల మంది (51.54%) పురుషులు. 58.6 కోట్ల మంది (48.46%) మహిళలు. బ్రిటిష్ హయాంలో 1881 నుంచి 1931 వరకూ కుల గణన జరిగింది. ఆ తర్వాత 2011లో యూపీఏ హయాంలో సామాజిక, ఆర్థిక, కుల గణన జరిగింది. అయితే ఆ వివరాలను ప్రభుత్వం బయటపెట్టలేదు. తెలంగాణ, బిహార్‌లు సొంతంగా కుల గణన ఇప్పటికే నిర్వహించాయి. అయితే కేంద్రం ఈ రాష్ట్రాల్లోనూ మళ్లీ నిర్వహించనుంది.

చివరి జన గణనను 2011లో రెండు దశల్లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది.

నియోజకవర్గాల పునర్విభజన కోసమే!

రాజ్యాంగపరమైన ఇబ్బందులు తలెత్తకుండా దేశవ్యాప్తంగా అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసమే కేంద్రం జనగణనను 2027లో నిర్వహించాలని నిర్ణయించినట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2026 తర్వాత జనాభా లెక్కలు సేకరించి.. ప్రచురించిన తర్వాతే సీట్ల సర్దుబాటు చేయాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 82, 170 చెబుతున్నందున ఈ దిశగా అడుగులేస్తున్నట్లు చెబుతున్నారు. ఈసారి జనాభా లెక్కల సేకరణంతా ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ రూపంలోనే పూర్తి చేయాలని నిర్ణయించినందున తుది లెక్కల ప్రచురణ వేగంగా పూర్తయ్యే అవకాశముంది. ఉమ్మడి ఏపీ విభజనచట్టంలోని సెక్షన్ 26లో.. ఏపీ అసెంబ్లీ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ స్థానాలను 119 నుంచి 153కు పెంచాలని పేర్కొన్నారు. అయితే ఇది ఆర్టికల్ 170కి లోబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఆ ఆర్టికల్‌లో 2026 తర్వాత జనాభా లెక్కల సేకరణ పూర్తయ్యాకే పునర్విభజన చేపట్టాలన్న నిబంధన ఉండటంతో కేంద్రం ఈ విషయంలో ముందుకెళ్లలేదు. దీనిపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు ఇటీవలే విచారణ ముగించి తీర్పు రిజర్వు చేసింది.

3 డజన్ల ప్రశ్నలు: జనగణన రెండు దశల్లో కేంద్రం ప్రజల నుంచి విభిన్న అంశాలపై వివరాలను సేకరించనుంది. ఇందుకోసం దాదాపు 3 డజన్ల ప్రశ్నలు వేయనుంది. వీటి ఆధారంగానే సామాజిక, ఆర్థిక స్థితిగతులను అంచనా వేయనుంది.

**జనాభా అంచనాలివీ..**

2020 జులైలో జన గణన విభాగం విడుదల చేసిన అంచనాల ప్రకారం.. 2027 నాటికి దేశ జనాభా దేశ జనాభా 143,64,78,000. వివిధ రాష్ట్రాల జనసంఖ్య అంచనా వివరాలు

**తొలి దశలో అడిగే ప్రశ్నిలివే..**

ఇంటి నంబరు.
ఇంటి ఫ్లోర్, గోడలు, పైకప్పు నిర్మాణంలో ఏ మెటీరియల్ ఉపయోగించారు.
ఇంటి పరిస్థితి ఎలా ఉంది..
కుటుంబంలో ఎంత మంది ఉంటున్నారు.. ఇంటి పెద్ద పేరు, వారు ఆడా.. మగా.
ఇంటి పెద్ద కులం (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ).
ఇంటి యాజమాన్య వివరాలు.
ఇంట్లో ఉంటున్న నివాస గదులెన్ని..
ఆ ఇంట్లో ఉంటున్న వివాహమైన జంటలు
తాగు నీటికి ప్రధాన వనరు ఏంటి..
విద్యుత్తు, మరుగుదొడ్డి సౌకర్యాలు ఉన్నాయా.. ఎలాంటి మరుగుదొడ్డి వాడుతున్నారు..
వృథా నీరు వెళ్లడానికి కనెక్షన్ ఉందా..
ఇంటి పరిధిలోనే స్నానాల గది ఉందా..
వంటశాల లభ్యత, వంటకు ఉపయోగిస్తున్న ఇంధనం.
ఎలాంటి తృణ ధాన్యాలను వినియోగిస్తున్నారు..
రేడియో/టీవీ/ఫోన్/మొబైల్/ఇంటర్‌నెట్ సౌకర్యం ఉందా..
కంప్యూటర్/ల్యాప్‌టాప్ వినియోగిస్తున్నారా..
కారు, జీప్, వ్యాన్, స్కూటర్, మోటార్ సైకిల్, మోపెడ్ ఉందా..
బ్యాంకింగ్ సేవలను వాడుకుంటున్నారా..

రెండోదశలో..

వ్యక్తి పేరు, ఇంటి యజమానితో సంబంధం, లింగం, పుట్టిన తేదీ, వయసు, జన్మ స్థలం, వివాహ స్థితి, ఏ వయసులో వివాహం చేసుకున్నారు, ఎంతమంది పిల్లలున్నారు.
మతం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, వైకల్యం, మాతృభాష, ఇతర భాషలపట్ల అవగాహన, అక్షరాస్యత, విద్యార్హతలు, చేస్తున్న పని, గత ఏడాది కాలంలో చేసిన పని, ఆర్థిక కార్యకలాపాలు, ఏ పరిశ్రమలో పని చేస్తున్నారు. వ్యాపారమా.. లేదంటే ఉద్యోగమా, చివరిగా నివసించిన ప్రాంతం, వలసకు కారణం, ప్రస్తుతం ఉంటున్న ప్రాంతంలో ఎంతకాలం నుంచి ఉన్నారు.

# పాక్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ రుణసాయం

పాకిస్థాన్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. పాక్ సైనిక వ్యయం కోసం నిధులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. జూన్ 3న ఈ ప్యాకేజీకి ఆమోదం లభించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' తో గట్టిగా బదులు తీర్చుకుంది. ఆ నేపథ్యంలో రెండుదేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచిం చాలని భారత ప్రభుత్వం కోరిన సంగతి తెలిసిందే.



## సైన్యం ప్రతిష్ఠను దెబ్బతీయడం వాక్‌స్వాతంత్ర్యం కాదు

లఖ్‌నవూ

భారత్ జోడో యాత్ర సందర్భంగా భారత సైనికులనుద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీపై అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. వాక్ స్వాతంత్ర్యం అంటే సైన్యం ప్రతిష్ఠను దెబ్బతీయడం కాదని స్పష్టంచేసింది. 2022లో రాజస్థాన్‌లో జోడో యాత్ర సందర్భంగా రాహుల్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'జనం జోడో యాత్ర గురించి, అశోక్ గహ్లోత్ (నాటి రాజస్థాన్ సీఎం), సచిన్ పైలట్ (కాంగ్రెస్‌లో ఆయన ప్రత్యర్థి) గురించి అక్కడక్కడా అడుగుతుంటారు. కానీ చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించుకుందని గానీ, 20 మంది భారత సైనికులను చంపిందని గానీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మన జవాన్లను చావబాదుతోందని గానీ అడుగరు. వీటిపై భారతీయ మీడియా ఒక్క ప్రశ్న కూడా వేయదు. నిజమా కాదా' అని వ్యాఖ్యానించారు. ఆర్మీ పరువుకు భంగం కలిగించేలా రాహుల్ పదే పదే మాట్లాడారంటూ సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్‌వో) మాజీ డైరెక్టర్ ఉదయశంకర్ శ్రీవాస్తవ ఫిర్యాదు చేశారు. దీనిపై లఖ్‌నవూ కోర్టు రాహుల్‌కు సమన్లు జారీచేసింది. ఈ సమన్లను రాహుల్ అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. 'రాజ్యాంగంలోని 19(1ఏ) అధికర ణ వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ హక్కు ఇస్తోంది. అయితే ఇది సహేతుక ఆంక్షలకు లోబడి ఉంటుంది. భారత సైన్యం ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసే స్వేచ్ఛ ఈ హక్కులో భాగం కాదు' అని తేల్చిచెప్పింది. ఫిర్యాదుదారు భారత సైన్యంలో అధికారి కాదని.. బాధితుడు కూడా కాదన్న రాహుల్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. లఖ్‌నవూ కోర్టు జారీచేసిన సమన్లను రద్దు చేయాలన్న రాహుల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

**కశ్మీర్‌పై మా ప్రయత్నాలు విఫలం: భుట్టో**

కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తడానికి తాము చేసిన ప్రయత్నాలకు ఎదురుదెబ్బలు తగిలాయని పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావర్ భుట్టో అంగీకరించారు. ఐక్యరాజ్యసమితి వేదికపైనా, బయట కూడా ఈ విషయంలో తమ ప్రయత్నాలేవీ ఫలించలేదని ఆయన తెలిపారు. మరోవైపు, భారత్‌పై విషం చిమ్మాలని ప్రయత్నించి విదేశీగడ్డపై మరోసారి పాకిస్థాన్ భంగపడింది. భారత్‌లోని ముస్లిములను దుష్టులుగా చిత్రీకరించడానికి పహల్గాం దాడిని ఆ దేశం రాజకీయ సాధనంగా వాడుకుంటున్నదని బిలావర్ భుట్టో వ్యాఖ్యానించారు. అయితే, భారత సైనికాధికారుల్లో ముస్లింలు కూడా ఉన్నారు కదా అంటూ బిలావర్‌ను ఓ అమెరికా జర్నలిస్టు ప్రశ్నించడంతో ఆయన నోరు మూతబడింది. ఆపరేషన్ సిందూర్‌పై మిలిటరీ ప్రెస్ బృందంలో సోఫియా ఖురేషీ కూడా ఉన్న విషయం పరోక్షంగా గుర్తుచేశారు. దీంతో మాన్పడిపోయిన బిలావర్ ఉక్రోషంతో భారత్‌పై అవాకులుచెవాకులు మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో బిలావర్ భుట్టో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఘటన జరిగింది.

**జులై 21 నుంచి పార్లమెంటు**

జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. వచ్చే నెల 21న ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభ సమావేశం అవుతాయని ఆయన వెల్లడించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంట్ వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేశారు. కాగా పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని లోక్‌సభ, రాజ్యసభల్లోని ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సహా పలువురు ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రధాని మోదీకి లేఖలు రాశారు. కేంద్రం దీనికి సానుకూలంగా స్పందించలేదు. మరోవైపు మంగళవారమే ఢిల్లీలో విపక్ష పార్టీలు సమావేశమయ్యాయి. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన(యూబీటీ) తదితర ప్రతిపక్ష పార్టీలు ప్రధాని నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశాయి. ఆ పార్టీలు లేఖ రాసిన మరుసటి రోజే జూలై 21 నుంచి వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఈ సమావేశాల్లో ప్రధానంగా పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై ట్రంప్ ప్రకటన, జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు, జనగణన, కులగణన తదితర అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తే అవకాశం ఉంది.

## 4,302కు చేరిన కొవిడ్ కేసులు..

## 24 గంటల్లో ఏడుగురు మృతి

న్యూఢిల్లీ




దేశంలో మరోసారి కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కొవిడ్ యాక్టివ్ కేసుల సంఖ్య 4,302కు చేరినట్టు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో ఏడుగురు మృతి చెందినట్టు సమాచారం. వీరిలో ముగ్గురు 22-27 ఏళ్ల మధ్యలో ఉన్నారని, వీరిలో శ్వాస సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. మహారాష్ట్రలో 4, తమిళనాడు, ఢిల్లీలో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. కొవిడ్ యాక్టివ్ కేసుల్లో ముందున్న కేరళలో తాజాగా 43 కేసులు వెలుగుచూడటంతో మొత్తం కేసుల సంఖ్య 1,373కు చేరింది. పశ్చిమబెంగాల్‌లో కొత్తగా 60 కేసులు నమోదై 432కు చేరుకున్నాయి. ఢిల్లీలో కొత్తగా 64 కేసులు నమోదై 457కు చేరింది. గత కరోనా మహమ్మారి సమయంలో తీవ్ర ప్రభావం కనిపించిన మహారాష్ట్రలో కొత్తగా 16 యాక్టివ్ కేసులు నమోదు కావడంతో మొత్తం కేసుల సంఖ్య 510కి చేరింది. వ్యాధి లక్షణాలు కనిపించిన వారిలో సబ్‌వేరియంట్స్ ఎల్.7, ఎన్‌బీ.1.8.1లు వేరియంట్లుగా గుర్తించామని, అయితే ఇవి ఆందోళన కలిగించే వేరియంట్లా కాదా అనేది మానిటర్ చేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది. కాగా, కొత్త సబ్ వేరియంట్లు వెలుగుచూస్తున్నప్పటికీ జేఏన్-1 వేరియంట్ ఎక్కువ మందిలో కనిపిస్తోందని, 53 శాతం పాజిటివ్ కేసుల్లో ఈ వేరియంట్ కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్‌లో తమిళనాడులో ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కనిపించగా, ఈ నెల ప్రారంభంలో గుజరాత్‌లో నాలుగు కేసుల్లో ఎల్ఎఫ్.7 ఉన్నట్టు గుర్తించారు. ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని, శ్వాససంబంధిత ఇబ్బందులు, గొంతు సమస్యలు, జీర్ణాశయంలో ఇబ్బందులు ఉంటే సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్ర సూచనలిస్తోంది.

## కుప్పకూలిన మూడంతస్తుల భవనం

న్యూఢిల్లీ, జూన్ 04: దేశ రాజధాని న్యూఢిల్లీలోని రోహిణి సెక్టర్ 7లో మూడంతస్తుల భవనం బుధవారం కుప్పకూలింది. ఈ ఘటనలో పలువురు వ్యక్తులు భవనం కింద శిథిలాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమాచారం అందగానే ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, నగర పాలక సంస్థ సిబ్బంది హుటిహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఈ భవనం కుప్పకూలిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటనపై సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ పరాస్ మాట్లాడుతూ.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకుని ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి ఈ భవనం కూలినట్లు సమాచారం అందిందని.. దీంతో వారంతా ఘటన స్థలానికి కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేరుకున్నారని ఉన్నతాధికారులు వివరించారు.

# అసలు సిసలైన ప్రజాస్వామికవాది

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన మొట్టమొదటి లోక్‌సభ (1951–52) ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఒక తెలుగు వారు అనే విషయం చాలా మందికి తెలియదు. అంతేకాదు, దేశంలోనే ఆ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పొందిన లోక్‌సభ అభ్యర్థిగా కూడా రికార్డు సృష్టించింది ఆ తెలుగు వ్యక్తే. ఆయనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ప్రసిద్ధులైన రావినారాయణ రెడ్డి. హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ నియోజకవర్గం నుంచి పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పార్టీ తరపున నారాయణ రెడ్డి పోటీ చేసి ఆ ఘనతను సాధించారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో 17 ఏక సభ్య నియోజక వర్గాలు, నాలుగు ద్విసభ్య నియోజక వర్గాలు ఉండే వి. ద్విసభ్య నియోజక వర్గాలకు ఇద్దరు చొప్పున సభ్యులు ప్రాతిని ధ్యం వహించే పద్ధతి ఉండేది. నల్గొండ కూడా అప్పుడు ద్విసభ్య నియోజవర్గం గానే ఉండేది. అక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించగా, ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే కావడం విశేషం. 1952 మార్చి 27 పోలింగ్ జరగగా... రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి పీ.భాస్కర్ రావు పై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్ (పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్ లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు రావడం జరిగింది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిం చాలని ఆ సందర్భంలో నిర్ణయిం చారు. నెహ్రూజీ కన్నా అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. ఇది తెలుగు వారికి గర్వకారణమై మరచి పోలేని సంఘటనగా మిగిలి పోయింది. ఆ ఎన్నికలలో భువన గిరి శాసనసభ స్థానం నుంచి కూడా నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించడం మరో విశేషం. అయితే రావి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొన సాగారు. రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 – సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ పోరాటంలో ముఖ్యులు. ఆయన సంఘ సంస్కర్త. ఆంధ్ర మహాసభ ప్రారంభించిన సాంస్కృతి కోద్యమాన్ని క్రమంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకులు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొంటారు. రావి... యాదాద్రి – భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం ఎల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి పాల్గొన్నారు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన



కార్యదర్శి హెూదాలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు. రెండు వసతి గృహాలను నిర్వహించారు. 1930లో బ్రిటిష్ మహాత్మా గాంధీ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ లోని హస్మద్ గంజ్‌లో బహిరంగ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. 1931లో దేవర కొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి హైదరా బాద్ నుంచి పాదయాత్రగా వెళ్ళారు. నిజామాంధ్ర మహాసభ లోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. సిద్ధాంత పరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామిక వాది రావి. 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యులుగా సత్యాగ్రహం చేశారు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృ త్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి మార్గ నిర్దేశం చేసిన జననేత ఆయన. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశారు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం చేసిన శ్రమ అనిర్వచనీయం. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం. 1946–48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డ డానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసారు. 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన 8వ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరి లో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించారు. వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమా లను నిర్వహిస్తూనే ఆంధ్ర మహా సభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచారు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్ర మహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలి పోయింది. మహాత్మాగాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించిన దేశభక్తులు రావి. దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి, 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించా లనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తాను ఎన్నటికీ వీర తెలంగాణ వాదిగానే ఉంటానని చాటి చెప్పారు. గాంధేయవాది అయిన రావి తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతు కూలీలకు పంచిపెట్టారు. తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించ రాదని, కట్టూబొట్టులతో సలక్షణంగా ఉండాలని, ఆమె తన అభీష్టాను సారం జీవించవచ్చనీ, అలాగే తన అస్థికలను గంగా నదిలో కలప వద్దని, పొలంలో చల్లితే చాలనీ వీలునామా రాసిన సామాజిక సంస్కర్త రావి, 1991, సెప్టెంబర్ 7 న తుదిశ్వాస విడిచారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయింది. పర్యావరణ పరిరక్షణ సదస్సు లో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారు. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5 తేదిన వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి పర్యావరణ పరిరక్షణకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతు న్నది. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్దే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపో యినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు.




వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచ వ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరి రక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. మొత్తం పరిశ్రమ లను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతు లుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియో గించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఎదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

# ఉక్రెయిన్ దాడి పర్యవసానాలేమిటి?

నాటో కూటమి దేశాలు సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం అక్షరాలా పదకొండు వందల తొంభై ఆరవ రోజులో ప్రవేశించింది. ఎప్పుడు, ఎలా ముగుస్తుందో తెలియదు. ఆదివారం నాడు రష్యా గడ్డమీద ఆపరేషన్ స్పైడర్ వెబ్ (సాలెగూడు) పేరుతో ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిలో భారీ మొత్తంలో నష్టం చేకూర్చినట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. దాన్ని ఉగ్రవాద చర్యగా వర్ణించిన రష్యా ప్రతిగా వెంటనే పెద్ద ఎత్తున దాడి చేసింది. ఉక్రెయిన్ చర్య మీద మంగళవారం నాడు ఇది రాసిన సమయానికి అటు డోనాల్డ్ ట్రంప్ వైపు నుంచి ఇటు వ్లదిమిర్ పుతిన్ నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు. దాడి గురించి ఉక్రెయిన్ తమకు ఎలాంటి ముందస్తు సమాచారమూ ఇవ్వలేదనే ఒక్కమాట మాత్రమే అమెరికా అధ్యక్ష భవనం నుంచి వెలువడింది. సోమవారం నాడు టర్కీ నగరమైన ఇస్తాంబుల్‌లో రెండు దేశాల మధ్య యుద్ధ ఖైదీలు, మరణించిన వారి మృతదేహాల మార్పిడికి సంబంధించిన అవగాహన కుదిరింది. మూడు రోజుల పాటు కాల్పుల విరమణ చేస్తామని రష్యా ప్రతిపాదిస్తే బేషరుతుగా అంగీకరించాలని ఉక్రెయిన్ చేసిన ప్రతిపాదనను పుతిన్ దూతలు తిరస్కరించారు. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. రెండు శిబిరాలూ తాజా పరిస్థితికి అనుగుణంగా ఎత్తుగడలను రూపొందించుకొనే కసరత్తులో ఉన్నాయని వేరే చెప్పనవసరం లేదు. బందీల విడుదల గురించి గతంలోనే ఒక అవగాహన కుదిరి అమలు చేశారు, మరోసారి మిగిలిన వారి గురించి చర్చలలో పాల్గొనటానికి ఇరువురికీ అభ్యంతరం ఉండనవసరం లేదు. దానికి ఉక్రెయిన్ జరిపినదాడికీ సంబంధం లేదు. గడచిన మూడున్నరేం డ్లుగా రెండు దేశాల మధ్య ఇలాంటి దాడులు, ప్రతిదాడులూ జరుగుతూనే ఉన్నాయి. అయితే ఆదివారం నాడు ఉక్రెయిన్ జరిపిన దాడికి ఉన్న ప్రాధాన్యతను తక్కువ అంచనా వేయనవసరం లేదు. యుద్ధమన్న తర్వాత రెండు వైపులా నష్టం ఉంటుంది. మూడున్నరేండ్ల రష్యా మిలిటరీ చర్యలో ఉక్రెయిన్ ఇప్పటి వరకు కోల్పోయిన ప్రాంతం, ఇతర వాటితో పోల్చితే ఆది వారం నాటి రష్యా నష్టం పెద్దదేమీ కాదు. ఇక ఇస్తాంబుల్ చర్చల విషయానికి వస్తే జూన్ రెండవ తేదీన ఖైదీల మార్పిడి గురించి తప్ప శాంతి ప్రతిపాదనల మీద ఎలాంటి పురోగతీ లేదు. ఉక్రెయిన్ దాడిని అవకాశంగా తీసుకొని పశ్చిమ దేశాల పండితులు రష్యన్ సామర్థ్యం గురించి కథనాలు వండి వారుస్తున్నారు, ప్రచారదాడికి పూనుకున్నారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైబీరియాతో సహా రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ డ్రోన్లను ఎలా పంపింది. ఏక కాలంలో ఐదు వైమానిక స్థావరాల మీద ఎలా దాడి చేసింది అన్నది ఇంకా బహిర్గతం కావాల్సి ఉంది. ఈ పథకాన్ని రచించేందుకు తమకు పద్దెనిమిది నెలలు పట్టిందని జెలెన్‌స్కీ చెప్పుకున్నప్పటికీ పశ్చిమ దేశాలన్నింటి ఉమ్మడి హస్తం దీనివెనుక లేకుండా ఉక్రెయిన్‌కు అంతసీన్ లేదు. అంతర్గతంగా రష్యాలో కొందరు చేతులు కలిపిన కారణంగానే డ్రోన్ల రవాణా జరిగిందన్నది ప్రాథమిక సమాచారం. రష్యా పత్రిక మాస్కో టైమ్స్ కథనం సారాంశం ఇలా ఉంది. ఉక్రెయిన్ నగరాల మీద బాంబులు వేసేందుకు ఉపయోగించే 41టియు 95, టియు 22 బాంబర్లు, ఏ 50 అనే రాడార్ విమా నాన్ని ధ్వంస చేసినట్లు ఉక్రెయిన్ చెప్పినదాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంది. వీటిలో పదికంటే తక్కువే మిలిటరీ సర్వీసులో ఉన్నాయి. మరో రెండింటిని 2024లో ఉపరితలం నుంచి ప్రయోగించే క్షిపణులతో ఉక్రెయిన్ కూల్చివేసింది. మూడున్నర సంవత్సరాలలో ఇది రష్యాకు మూడవ పెద్ద దెబ్బ. ఈ రకం విమానాలను ఇప్పుడు రష్యా ఉత్పత్తి చేయటం లేదు. టియు 160 రకం బాంబర్లు గాక ఇవి ఒకే సారి 16క్షిపణులను రెండు వేల కిలోమీటర్ల దూరం మోసుకుపోగలవు. ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో అనేక విమానాలకు నిప్పంటుకున్నట్లు, ఆర్పివేసినట్లు, ఎలాంటి మరణాలు లేవని, అనుమానితులను అరెస్టు చేసినట్లు రష్యన్ రక్షణ మంత్రిత్వశాఖ నిర్ధారించింది. రష్యా వ్యూహాత్మక బాంబర్లలో 34శాతాన్ని ధ్వంసం చేశామని వాటి నష్టం 7 బిలియన్ డాలర్లని ఉక్రెయిన్ భద్రతా సంస్థలు చెప్పాయి. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా విశ్లేషించిన వారు మొత్తం 13 విమానాలు నాశనం లేదా దెబ్బతినట్లు చెప్పారు. ఎనిమిదని వాషింగ్టన్ డిసికి చెందిన నిపుణుడు క్రిస్ బిగ్గర్స్ ఎక్స్‌లో పోస్టు చేశాడు. మరోచోట ఐదు అని ఉక్రెయిన్ ఓకో హౌరా గ్రూపు విశ్లేషకులు పేర్కొన్నారు. చెక్క పెట్టెల్లో117 డ్రోన్లను ఉంచి రష్యా ట్రక్కులలోనే రహస్యంగా తరలించామని, రిమోట్ కంట్రోలుతో చెక్క పెట్టెల మూతలను తొలగించి డ్రోన్లతో దాడి చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొన్నది. వైమానిక కేంద్రాల సమీపం నుంచి వాటిని ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ చెప్పింది. ఒక వైమానిక కేంద్రం ఉక్రెయిన్ నుంచి సైబీరియాలో 4,300 కిలోమీటర్లు, మరొకటి 1,900కి.మీ దూరంలో ఉంది. మూడు కేంద్రాల మీద జరిగిన దాడిని తిప్పికొట్టిన్లు పేర్కొన్నది. పర్యవసానాలు, రష్యన్ మిలిటరీ సామర్థ్యాన్ని అంచనా వేయటం ఈ దశలో కష్టం. ఇదీ మాస్కో టైమ్స్ మరుసటి రోజు విశ్లేషణ. ఉక్రెయిన్ దాడి మీద రష్యా ఎలా స్పందిస్తుందోనని ప్రపంచమంతా ఎదురు చూస్తున్నది. అది అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ మీద ఆధారపడి ఉంటుందన్నది ఒక తర్కం. తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే పరిష్కరిస్తానని చెప్పిన సంగతి తెలిసిందే. ఫారిన్ పోలిసీ అనే పత్రిక సిఐఏలో రష్యా గురించి విశ్లేషణ చేసిన మాజీ డైరెక్టర్ జార్జి బీబీతో మాట్లాడింది. పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకురావాల్సింది డోనాల్డ్ ట్రంప్ అని బీబీ చెప్పాడు. ఉక్రెయిన్ దాడి మీడియా ప్రత్యేకించి పశ్చిమదేశాల దృష్టిని పెద్దగా ఆకర్షించవచ్చు, రష్యా మీద పెద్ద ప్రభావం చూపుతుందని అనుకోవటం లేదు, దాని సామర్థ్యాన్ని దెబ్బతీయదని, రెండు దేశాల మధ్య పెద్ద మార్పులు తెస్తుందని అనుకోవటం లేదన్నాడు. రష్యన్ మిలిటరీ వైమానిక, పెద్దడ్రోన్ల దాడిని ఎలా ఎదుర్కోవాలా అన్నదాని మీదే భద్రత గురించి దృష్టి సారించింది తప్ప భూమి మీద నుంచి డ్రోన్లను ప్రయోగించి దెబ్బతీసే ఎత్తుగడల గురించి కేంద్రీకరించలేదన్నది ప్రాథమికంగా కనిపిస్తున్నది. తక్కువ ఎత్తులో సమీపం నుంచి దాడి చేసే చిన్న డ్రోన్ల గురించి దృష్టి సారించలేదు. ఇది ఒక్క రష్యాకే కాదు యావత్ ప్రపంచానికి ఒక మిలిటరీ గుణపాఠం. ఎలాంటి అనుమానం కలగకుండా రష్యన్ డ్రైవర్లు వాటిని ట్రక్కులలో వైమానిక స్థావరాల వద్దకు తీసుకు వెళ్ల గలిగారు. మాస్కోలోని ప్రధాన గూఢచార కార్యాలయం సమీపం నుంచే స్పైడర్‌వెబ్ కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రిమోట్ కంట్రోలతో పని చేయించారని చెబుతున్నారు, నిర్ధారించుకోవాల్సి ఉంది. ఈ దాడి కారణంగా రెండు దేశాల చర్చల క్రమంలో మార్పు రాదని మరుసటి రోజే జరిగిన సమావేశం వెల్లడించింది. అయితే దీనికి, ఎవరికి వారు వేసే ఎత్తుగడలకు సంబంధం ఉండదు. ఈ దాడి తర్వాత పుతిన్‌పై ట్రంప్ పట్టు పెరుగుతుందని కొందరు భావిస్తున్నారు. ఇప్పటి వరకు రష్యాకు అనుకూలంగా పరిస్థితి ఉందని వేసిన అంచనాలను సవరించుకోవాలని సూచిస్తున్నారు. అందువలన రష్యా డిమాండ్ చేస్తున్న షరతులతో ఒప్పందానికి అంగీకరించే అవకాశం ఉండదని సూత్రీకరిస్తున్నారు. ఇంతకుముందే ఆ షరతులకు ట్రంప్ అంగీకరించలేదని, ఇప్పుడు మరింతగా వైఖరి గట్టిపడుతుందని అంటున్నారు. దాడికి ముందే గత కొద్ది రోజులుగా రష్యా మీద మరింత కఠిన వైఖరి తీసుకోవాలని, ఆంక్షల తీవ్రతను పెంచాలనే వత్తిడి ట్రంప్ మీద వస్తున్నది, ఐరోపా దేశాలు బహిరంగంగానే చెప్పాయి. పుతిన్ స్వయంగా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే కొత్త ఆంక్షలను అమలు జరుపుతామనే సందేశాన్ని పంపగలడని విశ్లేషకులు చెబుతున్నారు. కొద్ది వారాల క్రితం ట్రంప్ తన ఓవల్ కార్యాలయంలో జెలెన్‌స్కీతో మాట్లాడుతూ ప్రయో గించటానికి తురుపుముక్కలేవీ లేవని చెప్పిన సంగతి తెలిసిందే. నాటో ప్రధాన కార్యాలయంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ ఫిబ్రవరిలో మాట్లాడుతూ 2014కు ముందు కలిగి ఉన్న ప్రాంతాలన్నీ తిరిగి వస్తాయని ఉక్రెయిన్ భావించటం వాస్తవ విరుద్ధమన్నాడు. ఇప్పుడు ధ్వంసం చేశామని చెబుతున్న ఫైటర్‌లు రష్యా దగ్గర ఉన్నవాటిలో ఒక చిన్న భాగమే. రష్యా మిలిటరీ బలగంతో పోల్చితే ఉక్రెయిన్ ఏ మాత్రం పోల్చటానికి లేదు. అయినప్పటికీ మూడున్నరేండ్లుగా అది నిలిచి ఎదిరిస్తున్నది. కొందరు చెబుతున్నదాని ప్రకారం ఉక్రెయిన్ తన సమాచారం మొత్తాన్ని మైక్రోసాఫ్ట్‌కు తరలించింది. దాని క్లౌడ్ సేవలను ఉపయోగించుకుంది. పలు పశ్చిమ దేశాలు సమన్వయం చేసుకొని రష్యా మీద సైబర్‌దాడులు జరిపాయి.

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ



**భూదాన్ పోచంపల్లి, జూన్ 04( సూర్య ప్రతినిధి):** ఈ నెల 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో (శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ ) నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో సిపిఎం శాఖ కార్యద ర్శులు, మండల, జిల్లా కమిటి సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ తగ్గించి బ్యాంకులో డబ్బులు వేస్తామని చెప్పి మెల్లగా మెల్లగా సబ్సిడీని ఎత్తివేసి గ్యాస్ ధర పెంచారని విమర్శించారు. ప్రతి ప్రభుత్వ రంగ సంస్థను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అమ్ముతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో జీవిస్తున్న ఏ వ్యక్తి కూడా సంతోషంగా లేరని భయంతో బతుకుతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని తమకున్న హక్కులు అడిగినా..? ప్రశ్నించిన..? నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దాడులు చేస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి నేటికీ ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని, పోచంపల్లి మండలానికి మొత్తమే రాలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపైన, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపైన క్యాడర్ కు అవగాహన కల్పించి, పోరాటాలు రూపొందించడానికి, సిపిఎం జాతీయ మహాసభలలో తీసుకున్న రాజకీయ నిర్మాణ కర్తవ్యాలను తెలియజేయడానికి ఈనెల 9, 10, 11 తేదీలలో యాదగిరి గుట్ట పట్టణంలో క్లాసులను నిర్వహిస్తున్నామని ఈ క్లాసుల జయప్రదానికి అందరూ తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు. క్లాసులను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు యం. సాయిబాబు, ఎస్. వీరయ్య , సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, యండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య బోధిస్తారని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కమిటీ సభ్యులు నెలికంటి జంగయ్య, పట్టణ కమిటీ సభ్యులు కోడే బాల్ నర్సింహ, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, బేతి కమలమ్మ, మండల పట్టణ నాయకులు కోట భూపాల్ రెడ్డి, కోట పాండురంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, పి. రామచంద్రం పాల్గొన్నారు.

# కోహెడ సర్వేనెంబర్ 956లో అక్రమంగా లేఅవుట్‌ను రద్దు చేయాలి


తమ భూములు తమకు ఇప్పించాలని 200మంది దళిత కుటుంబాలు



సమావేశంలో మాట్లాడుతున్న కోహెడ గ్రామస్తులు

**తుర్కయంజాల్, జూన్ 04, సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 956లో అక్రమంగా వేసిన లేఅవుట్ ను రద్దు చేసి, తమ భూములు తమకు ఇప్పించాలని 200మంది దళిత కుటుంబాలు మొరపెట్టుకున్నాయి. బుధవారం రోజున తమ భూముల్లోకి వెళ్లి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 956లోని భూమిని తాతముత్తాతల కాలం నుంచి సాగుచేసుకుంటూ జీవిస్తున్నామన్నారు. 1986లో సామ బాల్‌రెడ్డి, అతని అనుచరుడు రామకృష్ణరాజు అమాయకులైన మా పూర్వీకులకు ఓఆర్సీ ఇప్పించి, నిరక్షరాస్యులైన 20మంది తమవారి నుంచి జీపీఏ చేసుకున్నారని ఆరోపించారు. పాసు బుక్కులు, రిజిస్ట్రేషన్ చేయిస్తామని మభ్యపెట్టి సంతకాలు తీసుకున్నారని అన్నారు. 1988లో పహాణీలో పేర్లు నమోదయ్యాయన్నారు. కానీ టైటిల్ డీడ్, పాస్ బుక్కులు ఇవ్వలేదన్నారు. అవి ఎలా ఉంటాయో కూడా తమకు తెలియదన్నారు. అయితే కొంతమంది పెద్దల సలహాతో 1996లో జీపీఏ రద్దు చేయించుకున్నామన్నారు. జీపీఏ చేసినవారిలో నలుగురు చనిపోయారని తెలిపారు. కానీ కొంతమంది ఎలాంటి లీగల్ ఎయిర్ కానీ, కొత్త జీపీఏ కానీ తీసుకోకుండా, పాత జీపీఏనే ప్రామాణికంగా ప్లాట్లను అమ్మేశారన్నారు. భూ పట్టాదారులతో కాకుండా అనుభవదారుల ద్వారా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపించారు. తాము 1997లో ఆర్డీవో, రెవెన్యూ అధికారులకు అర్జీ పెట్టుకుంటే 71మందిని పహాణీల్లో చేర్చారని వెల్లడించారు. 1988కంటే ముందున్న జీపీఏ ప్రకారం నడుచుకోవాలని, దాని తర్వాత చేసిన జీపీఏను తాము అంగీకరించబోమని అన్నారు. అంతకుమునుపు చేసిన ఏ ట్రాన్సాక్షన్స్ అయినా ఒప్పుకుంటాం కానీ, దాని తర్వాత జరిగిన లావాదేవీలను ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. న్యాయంగా రావాల్సిన తమ భూమిని తమకు ఇప్పించాలని భూ హక్కు దారులు కోరారు. శాంతియుతంగా చేస్తున్న తమ పోరాటానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంది యాదమ్మ, బుడ్డ లక్ష్మమ్మ,గ్యార యాదమ్మ, బరిగెల వెంకటమ్మ,బుడ్డ సుక్కమ్మ, బుడ్డ పెద్ద యాదయ్య, బరిగెల పోచయ్య, గ్యార శివయ్య, పంది యాదయ్య, బుడ్డ ఆగమయ్య, బుడ్డ లక్ష్మయ్య, బుడ్డ చిన్నయాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీ అందరికీ ఇల్లు కట్టించి మీ ఋణం తీర్చుకుంటా





**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 04( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలోని దామెర గ్రామంలో సంస్థాన్ నారాయణపుర్ చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల ప్రజా పాలనలో బాగంగా నియోజవర్గంలో ఇంత మంది పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం. గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే వెళ్లే తప్ప పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ లో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు. నియోజక వర్గానికి 10 వేల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇంకా ఎంతో మంది పేదలు ఇండ్లు లేక బాధపడుతున్నారు. ఎవరు అధైర్యపడొద్దు ప్రతి పేదవారికి ఇల్లు ఇప్పించే బాధ్యత నాది. గత ప్రభుత్వం లో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వారి పార్టీ వాళ్ళకే ఇచ్చింది, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీలకతీకంగా పథకాలు అమలు చేస్తున్నాం. పైరవి కారులకు, అనర్హులకు ప్రభుత్వ పథకాలు అందినట్లయితే క్యాన్సిల్ చేసి మరి పేదవాళ్లకు అందేలా చేస్తా. ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల కు సరిపోవు. ప్రభుత్వం దృష్టికి జిల్లా కలెక్టర్లు తీసుకు పోవాలి. సిమెంట్, ఐరన్ ధరలను అధికంగా దళారులు పెంచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్లకు ఇప్పిస్తా. మునుగోడు నుండి అధిక మెజార్టీతో గెలిపించిన మీ అందరికీ ఇల్లు కట్టించి మీ ఋణం తీర్చుకుంటా. దేశంలో ఇంతమంది కి ఇండ్లు ఇచ్చే పథకం ఏ ప్రభుత్వం తేలేదు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, ముద్దంగుల నరసింహ, నోముల మాధవరెడ్డి, వాంకుడోతు బుజ్జి , దోనూరి జైపాల్ రెడ్డి, కరెంటోత్ బిక్షపతి నాయక్, ఎండి అక్బర్ అలీ, కొండ్రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

## వ్యక్తి అక్కడికక్కడే మృతి

**యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 4 (సూర్య ప్రతినిధి):** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో, అక్కడికక్కడే వ్యక్తి మృతిచెందిన దురదృష్టకర ఘటన భువనగిరి మండలంలోని వడైగూడెం సమీపంలో జరిగింది. ప్రాథమిక సమాచారం మేరకు, మృతుడు స్థానికంగా నివసించే వ్యక్తిగా గుర్తించబడినట్టు తెలుస్తోంది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రత్యక్షదారుల కథనం ప్రకారం, లారీ అధిక వేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్టు చెబుతున్నారు. ప్రమాదం తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమవ్వగా, మృతుడి శరీరం తీవ్రంగా గాయాలపాలైంది. ఈ ఘటనతో రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతడి నిర్లక్ష్యం వల్లే ప్రాణ నష్టం సంభవించింది. పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ ఘటనను చూసిన స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇటువంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నప్పటికీ, నిబంధనల పాటింపుపై అధికారులు కనీస గమనిక చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా హెల్త్ కన్వీనర్ గా గంధం దినేష్

ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు.



**వనపర్తి సూర్య ప్రతినిధి** వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ జిల్లా హెల్త్ కన్వీనర్ గా గంధం దినేష్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కొత్తకోట లో జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశంలో జిల్లా హెల్త్ కన్వీనర్ గా గంధం దినేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ....గత ఐదేళ్లుగా జిల్లాలోని జర్నలిస్టులకు వైద్యపరమైనటువంటి సేవలు అందించిన దినేష్ ను హెల్త్ కన్వీనర్ గా నియమించడం సముచితమన్నారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టు కుటుంబాలకు వైద్య పరమైనటువంటి సేవలు అందిస్తూ అందరికీ తోడుగా నిలవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టు హెల్త్ కన్వీనర్ గా యూనియన్లకు సంబంధం లేకుండా ఎన్నుకోవడం జరిగిందని, హెల్త్ కన్వీనర్ గా జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు తలవంతు కృషి చేయాలని సూచించారు. తనపై ఉన్న నమ్మకంతో తనను ఎందుకని నియమించినందుకు దినేష్ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని వ చేయకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు బొలేమోని రమేష్, కొండన్న యాదవ్, బొడ్డుపల్లి లక్ష్మణ్, రాములు, రవి కుమార్, మహమ్మద్ ఖలీల్, యాదిరెడ్డి, రవి, శ్రీనాథ్, తిరుపతి, మల్లికార్జున్, గోపాలకృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఉచిత ఓపి సేవలు అందించండి

జిల్లా అధ్యక్షుడిని కోరిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు.

వైద్య పరీక్షలతో పాటు మెడిసిన్ లో రాయితికై విజ్ఞప్తి.

సానుకూలంగా స్పందించిన అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు.



**వనపర్తి సూర్య ప్రతినిధి :** వనపర్తిజిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు, జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి ప్రెస్ కమిటీ సభ్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు ను కొత్తకోటలోని తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలను అందించి సహకరించాలని కోరారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు %×హీూ% తరఫున సహకారం అందించి సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో జర్నలిస్టులకు, జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత ఓపి సేవలు అందించడంతోపాటు వైద్య పరీక్షలలో 50 శాతం, మందుల కొనుగోలుపై 25% రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన %×హీూ% జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు త్వరలోనే జిల్లాలోని వైద్యులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ఉచిత ఓపి సేవలతో పాటు రాయితీల వంటి జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తామన్నారు. అంతేకాకుండా జర్నలిస్టులకు %×హీూ% తరఫున హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. త్వరలోనే జిల్లా జర్నలిస్టులతో ఒక ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేసుకుందామన్నారు. జిల్లా జర్నలిస్టుల తరఫున వైద్య బృందానికి వనపర్తి ప్రెస్ క్లబ్ (కమిటీ) తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ప్రెస్ కమిటీ సభ్యులు బోలేమోని రమేష్, కొండన్న యాదవ్, లక్ష్మణ్, ఖలీల్, యాదిరెడ్డి, గంధం దినేష్, కుమార్, తిరుపతి, శ్రీనాథ్, మల్లికార్జున్, పురుషోత్తం, తరుణ్, గోపాలకృష్ణ, రవికుమార్, రాజు, రాజ్ కుమార్, రాజేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్యటన వివారాలు

**సూర్య ప్రతినిధి మర్రిగూడ** ఉదయం 10 గంటలకు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో చండూర్ మున్సిపాలిటీ మునుగోడు నాంపల్లి మర్రిగూడ గట్టుపల్ మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమం లో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గారు పాల్గొంటారు

# పర్యావరణ పరిరక్షణ- భవిష్యత్తుకు రక్ష

పర్యావరణ పరిరక్షణ – అందరి బాధ్యత
నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం
ప్రకృతిని కాపాడుకుంటేనే మనిషికి మనుగడ వుంటుంది





**అనంతపూర్, జూన్ 04( సూర్య ప్రతినిధి ):** మనిషి సాంకేతికంగా ఎంత పురోగమించినా, ఆధునికతను ఎంత ఆరాధించినా %–% ప్రకృతి లేకుండా మనిషి ఒక్క క్షణం కూడా బతకలేడు. అలాంటి ప్రకృతిని నాశనం చేస్తూ, మనమే మన జీవితాలను అంధకారం చేసుకుంటున్నాం

పర్యావరణ దినోత్సవం నేపథ్యం:

ప్రపంచం మొత్తంగా పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తించి, 1972లో స్టాక్‌హోమ్ నగరంలో జరిగిన లిఐక్యరాజ్య సమితి "మానవ పర్యావరణ సదస్సు"లిలో ఈ దినోత్సవం పునాది పడింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జూన్ 5న "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" ఘనంగా జరుపుకుంటున్నారు.

1973లో జరిగిన మొదటి దినోత్సవం థీమ్ – "ఓన్లీ వన్ ఎర్త్". అది ఒక్క గ్రహమే మనకుంది, అది చెడితే మనమంతా చేజారిపోతాం అనే బోధనతో జరిగింది.

2025 థీమ్ %–% ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం

ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రధాన అంశం: "ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన".

ఈ అంశం ద్వారా పరిశుభ్రత, పునర్వినియోగం, సమిష్టి బాధ్యత, పర్యావరణ న్యాయం వంటి విలువల్ని సమాజానికి చాటి చెబుతోంది. ఈ కార్యక్రమానికి యూ న్ ఈ పి (యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్) నాయకత్వం వహిస్తోంది.

2025 ఆతిథ్య దేశం: దక్షిణ కొరియా (జెజు ద్వీపం)

ఈ ఏడాది కార్యక్రమానికి ఆతిథ్యమిస్తోంది %–% రిపబ్లిక్ ఆఫ్ కొరియా. అందమైన జెజు ద్వీపం ఈ సారి ప్రపంచానికి పర్యావరణ శ్రద్ధకు ప్రతీకగా మారుతోంది. అక్కడి ప్రభుత్వం 2040 నాటికి పూర్తి ప్లాస్టిక్ నిషేధం లక్ష్యంగా పనిచేస్తోంది. పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, రీసైక్లింగ్‌ను పెంపొందిస్తూ, మూలస్థాయిలోనే చెత్త వేరు చేసే విధానాలను అమలు చేస్తోంది.

**ప్లాస్టిక్ కాలుష్యం %–% మానవాళికి ముప్పు**

ప్రపంచవ్యాప్తంగా 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ చెత్త ప్రతి సంవత్సరం నీటిలోకి చేరుతుంది. భారతదేశం ఏటా 9.4 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి చేస్తోంది.నగరాల్లో చెత్త వ్యవస్థపై పూర్తిగా నియంత్రణ లేకపోవడం, మైక్రోప్లాస్టిక్‌లు నేలల్లో పేరుకుపోవడం, జలవనరుల కాలుష్యం, జీవవైవిధ్య నష్టం... ఇవన్నీ ప్లాస్టిక్ విపత్తులకు ఉదాహరణలు. సముద్ర జీవులు వాటిని ఆహారంగా తినడం వల్ల సముద్ర పర్యావరణ వ్యవస్థ అస్తవ్యస్తమవుతోంది.

ప్రతి సంవత్సరం 5.8 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ కాల్చడం విషపూరిత వాయువులను విడుదల చేస్తోంది. అది జీవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది

ఆర్థికంగా కూడా ప్రపంచానికి %వి300 – వి%600 బిలియన్ల నష్టం వాటిల్లుతోంది.

**మన బాధ్యత ఏమిటి?**

పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రతి మనిషి పాత్ర కీలకం. మనం తీసుకునే చిన్నచిన్న నిర్ణయాలు... భవిష్యత్ ప్రపంచానికి ఓ గొప్ప బహుమతి కావొచ్చు.

**కొన్ని ముఖ్యమైన చర్యలు:**

ఒకసారి వాడేసే ప్లాస్టిక్‌ను నిషేధించండి

పునర్వినియోగదగిన వస్తువులు ఉపయోగించండి

ప్లాస్టిక్ కవర్ల స్థానంలో జ్యూట్/కాటన్ బ్యాగులు వాడండి

చెత్తను వేరు చేయండి %–% భౌతిక, జీవ, రీసైకిలబుల్ వ్యర్థాలుగా

మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోండి

స్వచ్ఛ భారత్ లాంటి కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు పాటుపడడం

పిల్లలకు చిన్ననాటి నుంచే పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండడం నేర్పండి

వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించి భూ కాలుష్యన్నీ , నీటి కాలుష్యాన్ని నివారించడం

అడవుల పరిరక్షణ చేయడం, మోటార్ వాహనాలు వినియోగం తగ్గించి ఎలెక్ట్రిక్ వాహనాలు, సి న్ జి గ్యాస్ వంటి వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడం

వంటివి కొంతవరకన్నా పర్యావరణ పరిరక్షణ కోసం దోహదపడుతాయి

ప్రకృతితో కలిసి జీవించాలే కానీ ప్రకృతిపై ఆదిపత్యం చూపించాలనుకోవద్దు అది మనిషి మనుగడకే ప్రమాదం

**సమిష్టి బాధ్యత %–% సమిష్టి కృషి అవసరం**

ప్రభుత్వాలు విధానాలను తీసుకురావాలి.

పరిశ్రమలు పరిష్కారాలను స్వీకరించాలి.

సంస్థలు అవగాహన కల్పించాలి.

ప్రజలంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

మన సాంకేతికత మనల్ని చంద్రునిపైకి తీసుకెళ్తున్నా%ా మన గ్రహాన్ని కాపాడుకునే మార్గం మాత్రం పర్యావరణ పరిరక్షణే

ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మనం ఒక్కొక్కరూ ప్రతిజ్ఞ తీసుకుందాం ప్రకృతిని రక్షించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

నేచర్ లేనిదే ఫ్యూచర్ లేదు
జి. అజయ్ కుమార్

# తెలుగు రాష్ట్రాల్లో జామాతేలు





**హైదరాబాద్ :** అటు ఆంధ్ర, ఇటు తెలంగాణలో ఒకటే పేరు అది అనిల్... జామాత దశమ గ్రహం.. అంటారు.. యాదృచ్ఛికమే గాని...రెండు చోట్ల అదే పేరు తెరపైకి వచ్చింది. వైఎస్ షర్మిల భర్తపేరు బ్రదర్ అనిల్. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భర్తపేరు అనిల్‌కుమార్. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా ప్రముఖమైన ఈ ఇద్దరు మహిళల భర్తల పేర్లు 'అనిల్' కావడం ఒక ఆసక్తికరమైన యాదృచ్ఛికం. ఈ పేరు వారి జీవితంలోని ఇబ్బందులకు కారణమా అనే ప్రశ్న సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది.అనిల్ అనే పేరు సంస్కృతం నుండి ఉద్భవించింది, ఇది "వాయు దేవుడు" లేదా "గాలి" అని అర్థం. హిందూ సంప్రదాయంలో, పేరు ఎంపిక జన్మ నక్షత్రం, రాశి, జాతకంతో సంబంధం కలిగి ఉంటుంది. జ్యోతిషశాస్త్రంలో, 'అనిల్' స్వేచ్ఛ, చైతన్యం, శక్తిని సూచించే శుభప్రదమైన పేరుగా పరిగణించబడుతుంది. ఈ పేరు మొదటి అక్షరం 'అ' కొన్ని నక్షత్రాలకు (ఉదాహరణకు, అశ్వని, కృత్తిక) అనుకూలంగా ఉంటుంది. కానీ దీని శుభాశుభ ప్రభావం వ్యక్తి జాతకంపై ఆధారపడి ఉంటుంది. జ్యోతిష్యంలో, ఒక పేరు వల్ల జీవితంలో సవాళ్లు రావడం అనేది గ్రహ స్థితులు, దశలు, కర్మ ఆధారంగా ఉంటుంది, కానీ 'అనిల్' పేరు సాధారణంగా ప్రతికూల సూచనలతో ముడిపడి ఉండదు. అందువల్ల షర్మిల, కవిత ఇబ్బందులకు ఈ పేరు కారణమని ఊహించడం జ్యోతిషశాస్త్ర ఆధారంగా సమర్థనీయం కాదు.వైఎస్ షర్మిల, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి కుమార్తె, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తన అన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో విభేదాల తర్వాత, వైఎస్సార్ తెలంగాణ పార్టీ పెట్టారు. ఆదరణ రాకపోవడంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరి సొంత రాజకీయ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. 2024 ఎన్నికలలో ఆమె కడప నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, విజయం సాధించలేకపోయారు.షర్మిల భర్త అనిల్ కుమార్, ఒక క్రైస్తవ ప్రచారకుడు, ఆమె రాజకీయ నిర్ణయాలపై ప్రభావం చూపినట్లు కొన్ని సోషల్ మీడియా పోస్టులు సూచించాయి. ఉదాహరణకు, బయ్యారం గనుల వివాదంలో అతని పేరు వివాదాస్పదంగా మారింది, కానీ ఇవి ఎక్కువగా ఆరోపణలు మాత్రమే. షర్మిల సవాళ్లు రాజకీయ పోటీ, కుటుంబ విభేదాలు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆమె స్థానం కోసం పోరాటం నుండి ఉద్భవించాయి. ఈ సమస్యలకు 'అనిల్' పేరుతో సంబంధం లేదని స్పష్టమవుతుందికల్వకుంట్ల కవిత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుమార్తె, భారత రాష్ట్ర సమితి నాయకురాలిగా గుర్తింపు పొందారు. 2024లో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆమె అరెస్టు రాజకీయంగా వివాదాస్పదమైంది. ఈ కేసు కేంద్ర ఏజెన్సీలైన ఈడీ మరియు సీబీఐ దర్యాప్తులతో ముడిపడి ఉంది, ఇది బీఆర్ఎస్ పార్టీ రాజకీయ స్థితిని బలహీనపరిచింది. అదనంగా, ఆమె తన సోదరుడు కేటీఆర్‌తో కొన్ని రాజకీయ విభేదాలను ఎదుర్కొన్నట్లు గీలోని కొన్ని చర్చలు సూచిస్తున్నాయి. కవిత భర్త అనిల్ దేవ్ ఈ వివాదాలలో ప్రత్యక్షంగా ప్రమేయం లేనప్పటికీ, ఆమె సవాళ్లు రాష్ట్ర రాజకీయ ఒడిదొడుకులు, చట్టపరమైన ఒత్తిడులు పార్టీలో ఆమె పాత్రకు సంబంధించినవి. 'అనిల్' పేరు ఈ సమస్యలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టమవుతుంది.షర్మిల, కవిత భర్తల పేరు 'అనిల్' కావడాన్ని ఒక యాదృచ్ఛికంగా గుర్తించి, ఈ పేరు వారి ఇబ్బందులకు కారణమా అని ప్రశ్నించాయి. ఈ చర్చలు ఎక్కువగా హాస్యాస్పదంగా లేదా ఊహాగానాలుగా ఉన్నాయి, కానీ ఇవి వాస్తవ ఆధారాలపై ఆధారపడవు. "అనిల్ అనే పేరు షర్మిల, కవితలకు శాపంగా మారిందా?" అని సరదాగా ప్రశ్నించగా, మరొక పోస్ట్ ఈ ఇద్దరు మహిళల రాజకీయ సవాళ్లను వారి భర్తల ప్రభావంతో ముడిపెట్టింది. అయితే, ఈ ఆలోచనలు వాస్తవికత కంటే ఊహాజనితమైనవి.తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా చురుకైన మహిళలు ఎదుర్కొనే సవాళ్లు తరచూ కుటుంబ నేపథ్యం, సామాజిక అంచనాలు, రాజకీయ పోటీతో ముడిపడి ఉంటాయి. షర్మిల, కవిత ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాల నుండి వచ్చినవారు, కానీ వారి సొంత గుర్తింపు సాధించడం కోసం పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంలో, వారి భర్తల పేరు 'అనిల్' కావడం కేవలం యాదృచ్ఛికం మాత్రమే, మరియు ఈ పేరు వారి సవాళ్లకు కారణమని భావించడం ఆధార రహితం.జ్యోతిషశాస్త్రంలో, ఒక వ్యక్తి జీవితంలో సవాళ్లు గ్రహ స్థితులు, దశలు, వ్యక్తిగత కర్మపై ఆధారపడతాయి, కానీ పేరు ఒక్కటే ఈ సవాళ్లకు కారణం కాదు. అదే సమయంలో, సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి చర్చలు తరచూ రాజకీయ ఉద్దేశాలతో లేదా హాస్యం కోసం జరుగుతాయి. షర్మిల, కవిత విషయంలో, వారి సవాళు రాజకీయ ఒత్తిడులు, చట్టపరమైన సమస్యలు, మరియు కుటుంబ డైనమిక్స్ నుండి ఉద్భవించాయి, 'అనిల్' అనే పేరు నుండి కాదు

## లేఅవుట్లలో ప్లాట్ల వేలం..

## ఈ ప్రాంతాల్లోనే, గజం ధర ఎంతంటే..?

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరం చుట్టూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అభివృద్ధి చేసిన లేఅవుట్లలో ప్లాట్ల విక్రయానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఈ ప్లాట్ల విక్రయ ప్రక్రియను ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు కు ఇరువైపులా ఉన్న ఇమ్ముల్‌నర్వ, ప్రతాప్‌సింగారం, తొర్రూరు, లేమూరు ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రైతుల నుంచి భూములను సేకరించి హెచ్ఎండీఏ లేఅవుట్‌లను అభివృద్ధి చేసింది. ఈ ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించింది.హెచ్ఎండీఏ 60–40 నిష్పత్తిలో భూములను అభివృద్ధి చేసి 60 శాతం ప్లాట్లను భూములు ఇచ్చిన రైతులకు కేటాయించింది. మిగిలిన 40 శాతం ప్లాట్లు హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ప్రస్తుతం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమయ్యారు. లేమూరులో 83 ఎకరాల్లో అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో మొత్తం 497 ప్లాట్లు ఉండగా.. 333 ప్లాట్లు రైతులకు కేటాయించారు. మిగిలిన 164 ప్లాట్లను హెచ్ఎండీఏ విక్రయించనుందిప్రతాప్‌సింగారంలో 165 ఎకరాల్లో విస్తరించి ఉన్న లేఅవుట్‌లో మొత్తం 1093 ప్లాట్లు అభివృద్ధి చేశారు. రైతులకు కేటాయించినవి పోగా.. 793 ప్లాట్లు హెచ్ఎండీఏ ఆధీనంలో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. తొర్రూరులో 117 ఎకరాల్లో అతిపెద్ద లేఅవుట్‌గా అభివృద్ధి చేయగా.. ఇందులో 985 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని అమ్ముడుపోగా.. ప్రస్తుతం 493 ప్లాట్లు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్లాట్లకు గజానికి కనీస ధర రూ.20–30 వేలపైనే ఉండవచ్చని అంచనా. అత్యధిక ధర కోట్ చేసిన వారికి ప్లాట్లను వేలం ద్వారా విక్రయించనున్నారుప్రస్తుతం స్థిరాస్తి రంగంలో కొంత స్తబ్దత నెలకొన్నప్పటికీ.. హైదరాబాద్ మార్కెట్‌కు పెద్దగా ఇబ్బంది ఉండదని రియల్ ఎస్టేట్ నిపుణులు, అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ ప్లాట్లకు మంచి స్పందన లభిస్తుందని ఆశిస్తున్నారు. ప్లాట్ల విక్రయం ద్వారా వచ్చే నిధులను నగర అభివృద్ధి పనులకు మళ్లించాలని హెచ్ఎండీఏ యోచిస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వేలం ప్రక్రియ ప్రారంభమవుతుంది.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 04( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో దామెర ఫంక్షనాల్లో అందించారు.లబ్ధిదారు ఉప్పల లింగస్వామి,మర్రి దుర్గయ్య,రూపని లత, ఆరుట్ల అలివేలు,గడ్డం కలమ్మ మర్రి మల్లమ్మ,సునీత,సుర్వి సువర్ణ, మోగుదాల అరుణ,సుర్వి పద్మ,సుర్వి వనజ,సప్పిడి అందాలు,దౌల నర్మద,కేసాని మంజుల, సూరి భార్గవి,లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి గారు,చిమిర్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,సుర్వి ముత్యాలు,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్ ,పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ,కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు కుక్కల నరసింహ్మ ,నోముల మాధవరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ఆర్టీసీ బస్సు పెను ప్రమాదం



**ఆత్మకూరు, జూన్ 04( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా: ఆత్మకూర్ (ఎం )మండలం తుక్కాపురం స్టేజి వద్ద ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం. హైదరాబాదు నుండి తొర్రూరుకు వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు ఎనకవైపుకు రెండు టైర్లు పేలిపోవడంతో చాకచక్యంగా డ్రైవర్ అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది, సుమారు 50 మంది వరకు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులు మట్టిలో మాణిక్యం లాంటివారు....

మంది క్రీడాకారులకు క్రీడ దుస్తులు పంపిణీ చేసిన: ఐరన్ హార్స్ సంస్థ వ్యక్తులు భరత్ , కిషోర్

**శంకర్ పల్లి:** శంకర్పల్లి మండల పరిధిలోని మోకిలా రైతు వేదికలో జరుగుతున్న వేసవి కాలపు వాలీబాల్ శిక్షణ శిబిరం 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రముఖ కంపెనీ ఐరన్ హార్స్ సంస్థ యాజమాన్య సభ్యులు కిషోర్ మరియు భరత్ కలిసి శిబిరంలో పాల్గొంటున్న 85 మంది బాలబాలికలకు వాలీబాల్ క్రీడా దుస్తులు అందజేశారు. కిషోర్ మరియు భరత్ మోకిలాలోని లాపలోమా విల్లాస్‌లో నివసిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,మేము చిన్నప్పుడు ఇలాంటి క్రీడా శిబిరాలు, సహకారాలు లేవు. చదువు మీదే మొత్తం దృష్టి ఉండేది. కానీ ఇప్పుడు పిల్లలు క్రీడల్లోనూ నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారు. నేటి బాలలే రేపటి సమాజాన్ని నిర్మించే పౌరులు అని అన్నారు. క్రీడల ద్వారా పౌరులుగా ఎదిగే మార్గంలో బాలలకు ఇచ్చే ప్రోత్సాహం అభినందనీయం అని ఉపాధ్యాయులు, శిక్షకులు అభిప్రాయపడ్డారు. ఈ శిబిరం గ్రామీణ యువతకు ఆటల పట్ల ఆసక్తిని పెంచే గొప్ప వేదికగా నిలుస్తుందని వాళ్లు అన్నారు.

## సమాజంలో న్యాయవాద వృత్తికి ప్రత్యేక స్థానం ఉంది.....

మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి......




**శంకర్ పల్లి :** బుధవారం నాడు శంకర్ పల్లి లో సీనియర్ న్యాయవాది ఉపేందర్ రెడ్డి,జీతేందర్ రెడ్డి లు ఏర్పాటు చేసిన నూతన 'యూ జె'లా ఛాంబర్ ని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందేలా చొరవ చూపాలన్నరు.సమాజంలో న్యాయవాద వృత్తికి ఎంతో గౌరవం ఉందని అటు కక్షిదారునికి,ఇటు న్యాయ మూర్తులకు మధ్య ఉంటూ న్యాయం కోసం పనిచేయటం గొప్ప విషయం అన్నారు.ఈ ప్రాంతంలో సీనియర్ లాయర్ గా ఉపేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని,మరింతగా రాణించి పెరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి సోదరులను అభినందించారు.యువ న్యాయవాదిగా ఉపేందర్ ృ %ఖుషుు%!రెడ్డి,జీతేందర్ రెడ్డి లకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి,సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,శారద, మాజీ జడ్పీటీసీ కె నారాయణ,మాజీ ఎంపీపీ నర్సింలు,మాజీ మార్కెట్ చైర్మన్లు ప్రకాష్ గుప్తా, మానిక్ రెడ్డి,పాపారావు,,జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా,మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి,శ్రీధర్,సురేష్,నరసింహా రెడ్డి,మానిక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్,పాండురంగ రెడ్డి,బాల కృష్ణ,ముకుంద రెడ్డి, కృష్ణ రెడ్డి, రవీందర్, చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.





## బన్నీ వాస్‌తో చేతులు కలిపిన ప్రియదర్శి.. 'మిత్రమండలి' అంటూ కొత్త ప్రయాణం

'బలగం', 'కోర్టు', 'సారంగపాణి జాతకం' వంటి చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రియదర్శి ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి మిత్రమండలి అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు ప్రియదర్శి. ఈ మూవీకి సంబంధించి అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాను బన్నీ వాస్‌తో పాటు, 'హాయ్ నాన్న' ఫేమ్ ఐరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సప్త అశ్వ క్రియేషన్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్రను దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందించబోతున్నాడు.



## అప్పుడు నాతో అసభ్యంగా.. ఇప్పుడు స్టార్ డైరెక్టర్‌గా చెలామణీ

తెలుగు సినిమా ఇండస్ట్రీ.. పైకి కనిపించేంత అందంగా అయితే ఉండదు. ఎప్పటికప్పుడు పలువురు యంగ్ హీరోయిన్లు, యువతులు.. తమకు ఎదురైన చేదు అనుభవాల్ని బయటపెడుతుంటారు. శారీరకంగా ఎంతలా ఇబ్బంది పడ్డామనే విషయాన్ని చెబుతుంటారు. ఇప్పుడు కూడా మోడల్ కమ్ నటి అయిన మౌనీషా చౌదరి.. ఓ తెలుగు దర్శకుడి వల్ల తాను ఇబ్బంది పడిన విషయాన్ని బయటపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీని గురించి పంచుకుంది. 'టాలీవుడ్‌కి చెందిన ఓ దర్శకుడు.. నాకు ఫోన్ చేసి ఆయన తీస్తున్న సినిమాలో నటించమని కోరాడు. అవకాశం ఇస్తానని కూడా చెప్పాడు. నాకు ఆ మూవీలో నటించడం ఇష్టం లేదు. ఇదే ఆయనకు చెప్పినా సరే వినకుండా నా తొడల సైజ్(కొలతల) గురించి అడిగి ఇబ్బంది పెట్టాడు. అసలు సినిమా అవకాశానికి, దానికి సంబంధం ఏంటి? ప్రస్తుతం ఆ దర్శకుడు స్టార్ అయిపోయాడు. పెద్ద పెద్ద యాక్టర్స్‌తో మూవీస్ చేస్తున్నాడు' అని మౌనీషా చౌదరి చెప్పుకొచ్చింది. మోడల్‌గా గుర్తింపు తెచ్చుకున్న మౌనీషా చౌదరి.. ప్రస్తుతం అమెరికాలోని ఉతాలో ఉంటుంది. 2016లో 'మిస్ ఆసియా ఉతా'గా కిరీటం గెలుచుకుంది. స్నో అక్కగా గుర్తింపు తెచ్చుకున్న ఈమెకు ఇన్ స్టాలో మంచి ఫాలోయింగ్ ఉంది. రీసెంట్‌గానే అమెరికా వెళ్లిన మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప' టూర్‌లో పాల్గొంది. సినిమాను ప్రమోట్ కూడా చేసింది. అలాంటి ఈమె.. తనకెదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయటపెట్టింది. కానీ సదరు దర్శకుడు పేరేంటి అనేది మాత్రం చెప్పలేదు.



## లక్ష్మీ నరసింహ రీ రిలీజ్.. ట్రైలర్ ఆగయా!

టాలీవుడ్ కొద్దికాలంగా రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఇటీవల మహేశ్ బాబు నటించిన ఖలేజా విడుదల కాగా.. బాక్సాఫీస్ వద్ద కళ్ల చెదిరే కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ, ఆసిన్ జంటగా నటించిన సూపర్ హిట్ మూవీ లక్ష్మీ నరసింహ సైతం బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. ఈనెల 10న బాలయ్య బర్త్ డే కావడంతో రెండు ముందుగానే ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ మూవీని జూన్ 8న థియేటర్లలో రీ రిలీజ్ చేస్తున్నారు ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ మూవీ రీ రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. కాగా.. 200లో వచ్చిన ఈచిత్రానికి జయంత్ సి. పరాన్జీ దర్శకత్వం వహించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ శ్రీ సాయి గణేష్ ప్రొడక్షన్స్ పతాకంపై బెల్లంకొండ సురేశ్ నిర్మించారు. ఈ సూపర్ హిట్ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.



## ఆ హీరోయిన్ అంటే నాకు పిచ్చి.. ఆమెతో నటించాలని ఉంది

సినీప్రియులు అత్యధికంగా ఇష్టపడే సౌత్ హీరోలలో దుల్కర్ సల్మాన్ ఒకరు. ఎన్నో హిట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ స్టార్ హీరో.. ఇప్పుడు లక్కీ భాస్కర్ సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా వసూల్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదెలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దుల్కర్ సల్మాన్ తన కెరీర్ గురించి కాకుండానే పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే తనకు ఓ హీరోయిన్ తో నటించాలని ఉందని వెల్లడించారు. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ అందాల తార కాజోల్. ఎన్నో హిట్ చిత్రాల్లో కాజోల్ తన పాత్రలకు ప్రాణం పోసిన తీరు ఎంతో అందంగా ఉంటుందని తెలిపాడు దుల్కర్. కాజోల్ పోషించే పాత్రలకు అన్ని భావోద్వేగాలను ప్రేక్షకులు నిజంగా అర్థం చేసుకోగలరని అన్నారు. 'నాకు కాజోల్‌తో నటించాలని ఉంది. ప్రతి సినిమాలో ఆమె పాత్రలను చూపించిన తీరు అద్భుతం. తన పాత్రలకు ఎంత అందంగా జీవం పోస్తుంది. ప్రేక్షకులు తమ ప్రతి కథలోని భావోద్వేగాలను సరిగ్గా అర్థం చేసుకోగలరు. ఆమె నవ్వితే గుండెల్లో నుంచి నవ్వినట్లుగా అనిపిస్తుంది. ఇక ఆమె ఏడ్చే పాత్రలు అదే ఎమోషనల్ రోల్స్ చేస్తే నిజంగానే జరిగిందా అన్నట్లుగా కనిపిస్తుంది. ఆమె పాత్రలను అంత చిత్తశుద్ధితో పోషిస్తుంది ' అన్నారు దుల్కర్ సల్మాన్.




## బిగ్‌బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ కొత్త మూవీ

బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'సోలో బాయ్'. ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా నటించారు. నవీన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సతీష్ కుమార్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. వచ్చేనెల 4వ తేదీన థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. బిగ్‌బాస్‌తో ఫేమ్ తెచ్చుకున్న గౌతమ్ కృష్ణ హీరోగా అభిమానులను అలరించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఈ కథ చాలా కొత్తగా అనిపించి, ఈ సినిమాను నిర్మించినట్లు డైరెక్టర్ నవీన్ అన్నారు. ఈ చిత్రం కచ్చితంగా అందరికి నచ్చుతుందని తెలిపారు. కాగా.. గౌతమ్ కృష్ణ గతంలో ఆకాశవీధుల్లో అనే చిత్రంలో నటించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పడిపోయానే సఖి అనే లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, డాక్టర్ భద్రం, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు జుడా సంధి సంగీతమందించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.